జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 155 | హైదరాబాద్, మార్చి 24 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944


# నేటి నుండి విద్యాసంస్థలు బంద్

## అసెంబ్లీలో ప్రకటించిన విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



హైదరాబాద్,మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలన్నింటినీ తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు శాసనసభ వేదికగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. పాఠశాలల్లో కరోనా పాజిటివ్ కేసులు అధికమవుతున్న నేపథ్యంలో మంత్రి సబిత, విద్యా, వైద్యారోగ్య శాఖ అధికారులతో సీఎం కేసీఆర్ సమావేశమై చర్చించారు. పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఆ తర్వాత మంత్రి సబిత శాసనసభలో ప్రకటన చేశారు.

**మంత్రి సబిత ప్రకటన సారాంశం..**

దేశంలో మరో మారు కరోనా వ్యాప్తి చెందుతుంది. మన పొరుగు రాష్ట్రాల్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. మన రాష్ట్రంలోని విద్యాసంస్థల్లోనూ చెదురుముదురుగా కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. విద్యాసంస్థల్లో బోధన, బోధనేతర కార్యక్రమాలు సామూహికంగా జరుగుతాయి కనుక కరోనా విస్ఫోటకంగా మారే ప్రమాదం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, గుజరాత్‌తో పాటు తదితర రాష్ట్రాలు విద్యాసంస్థలు బంద్ చేశాయి.

**తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు**

మన రాష్ట్రంలోనూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కరోనా వ్యాప్తి విషయంలో ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యాసంస్థలను తాత్కాలికంగా మూసివేయాలని వారి నుంచి ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తులు వస్తున్నాయి. ఈ పరిస్థితులను సంపూర్ణంగా సమీక్షించిన తర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు రాష్ట్రంలో కరోనా వ్యాప్తిని అరికట్టడం (మిగతా 2లో..)



# షహీద్ దివస్..

## సమరయోధులకు సీఎం కేసీఆర్ నివాళి

హైదరాబాద్ : అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్) సందర్భంగా, దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటం అనేక రూపాల్లో సాగిందనీ, అమరుల త్యాగాలతో స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు అవుతున్న నేపథ్యంలో "ఆజాదీకా అమృత్ మహోత్సవ్" ను దేశం సగర్వంగా నిర్వహించుకుంటున్నది. ఈ నేపథ్యంలో వారి త్యాగాలను స్మరించుకునే కార్యక్రమాలను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.



## కరోనా కట్టడి చర్యల్లో కేసీఆర్ సర్కార్ విఫలం:విజయశాంతి

హైదరాబాద్,మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా కట్టడి చర్యల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బీజేపీ నాయకురాలు విజయశాంతి మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా కేసీఆర్ సర్కార్ తీరును ఎండగట్టారు. తెలంగాణ సర్కారు ఏ పని చేసినా అరకొరగానే ఉంటుందనడానికి రాష్ట్రంలో కరోనా కట్టడి చర్యల్ని చూస్తే అర్థమవుతుందన్నారు. విద్యార్థుల్లో కరోనా వ్యాపిస్తున్నందున వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు (మిగతా 2లో..)

## 45 ఏళ్లు దాటిన వారందరికీ కరోనా టీకా



న్యూఢిల్లీ,మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 45 ఏళ్ల వయసు దాటిన వారందరికీ కరోనా టీకా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఇవాళ మీడియాతో ఈ విషయాన్ని తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 45 ఏళ్లు దాటినవాందరికీ టీకా పంపిణీ చేయనున్నారు. అర్హులైన వారందరూ టీకా కోసం నమోదు చేసుకోవాలని, వ్యాక్సిన్ తీసుకోవాలని ఆయన సూచించారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 60 ఏళ్లు దాటిన వారికి, 45 ఏళ్లు దాటి వ్యాధులు ఉన్నవారికి మాత్రమే ప్రస్తుతం టీకాలు ఇస్తున్న విషయం తెలిసిందే. శాస్త్రవేత్తలు, ప్రపంచ శాస్త్ర సంఘాల సూచన మేరకు కోవిడ్ టీకా రెండవ డోసును నాలుగు నుంచి 8 వారాల మధ్య తీసుకోవచ్చు అని మంత్రి తెలిపారు. కోవీషీల్డ్ వ్యాక్సిన్‌కు ఈ నియమం వర్తిస్తుందన్నారు. 45 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ టీకా తీసుకొని కోవిడ్ నుంచి రక్షణ పొందాలని అభ్యర్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# వెనుకబడిన జిల్లాలకు పరిశ్రమలను విస్తరిస్తాం:కేటీఆర్



హైదరాబాద్,మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి: శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా టీఎస్ ఐపాస్ కింద వచ్చిన పరిశ్రమలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ఆరు సంవత్సరాల్లో టీఎస్ ఐపాస్ కింద 15,326 పరిశ్రమలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ఇప్పటికే 11,954 పరిశ్రమలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా రూ. 2 లక్షల 13 వేల 431 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు. కాగా ప్రస్తుతం రూ. 97,405 కోట్ల పెట్టుబడులు తమ కార్యక్రమాలను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పెట్టుబడుల ద్వారా 15,52,672 మందికి ఉపాధి కల్పించొచ్చని అంచనా వేశామన్నారు. ప్రస్తుతం 7,67,729 మంది ఉపాధి పొందుతున్నారని మంత్రి పేర్కొన్నారు. 2014, నవంబర్‌లో టీఎస్ ఐపాస్ చట్టాన్ని ఆమోదించుకున్నామని తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టంలో పారిశ్రామీకీకరణకు సహాయం చేయాలని, రాయితీలు ఇస్తామని పేర్కొన్నప్పటికీ ఎలాంటి సాయం అందలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాయితీలను ఇవ్వాలని ప్రభుత్వం కోరుతుందన్నారు. వెనుకబడిన జిల్లాలకు కూడా పరిశ్రమలను విస్తరిస్తామని మంత్రి తెలిపారు. ఏరోస్పేస్ ఇండస్ట్రీ తీసుకుంటే ఆదిభట్ల ప్రాంతంలో ఉంది. ఎలక్ట్రిక్ పరిశ్రమలు హైదరాబాద్‌కు దక్షిణం వైపు ఉన్నాయి. పరిశ్రమలును వికేంద్రీకరిస్తామని తెలిపారు. నైపుణ్య శిక్షణతోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. టాస్క్ సమర్థవంతంగా పని చేస్తూ.. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తుందన్నారు. ఆత్మ నిర్భర్ వల్ల రాష్ట్రానికి ఏం లాభం జరగలేదని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

**కేంద్రంపై మరోసారి మంత్రి కేటీఆర్ ఫైర్**

కేంద్రంపై మరోసారి మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇస్తూ.. ఏపీ పునర్విభజన చట్టంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో పారిశ్రామీకీకరణకు సహాయం చేయాలని, రాయితీలు ఇస్తామని పేర్కొన్నప్పటికీ ఎలాంటి సాయం అందలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాయితీలను ఇవ్వాలని ప్రభుత్వం కోరుతుందన్నారు. ఆరున్నరేండ్లలో తెలంగాణకు కేంద్రం అణా పైసా కూడా సహాయం చేయలేదు. కేంద్రం తెలంగాణకు చేసింది గుండు సున్నా అని ధ్వజమెత్తారు. వారు పార్లమెంట్‌లో చేసిన చట్టాన్నే తుంగలో తొక్కుతున్నారని నిప్పులు చెరిగారు. కేంద్రం తెచ్చిన రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీ ఏమైందో ఎవరికి తెలియదన్నారు. ఈ ఆత్మనిర్భర్ ప్యాకేజీ వల్ల తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. కేవలం వీధి వ్యాపారులకు మాత్రమే రూ. 10 వేల లోన్లు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు.

# పెట్రేగి పోతున్న రియల్ మాఫియా..!



- మా జోలికొస్తే అంతుచూస్తాం
- జన్నారం లో విస్తరిస్తున్న రియల్ వ్యాపారం
- వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములు గా మారుస్తూ భూదందా
- కొందరు సభ్యులు కలసి అదుపూ అడ్డూ లేకుండా పెట్రేగి పోతున్న భూబకాసురులు
- రాజకీయ అండతో అధికారులను , మంద బలంతో ప్రశ్నించే వారిపై దాడులు
- వార్త సేకరణ కోసం వెళ్లిన విలేకరిని బెదిరింపులు, ఈ ఘటన పై మంచిర్యాల పిఎస్‌లో పిర్యాదు

మంచిర్యాల, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి:అతి తక్కువ కాలంలో కోట్లు సంపాదించడమే ధ్యేయంగా జన్నారం మండలానికి చెందిన కొందరు సభ్యులు కలసి రియలెస్టేట్ వ్యాపారం చేయడం కోసం ఒక ముఠాగ ఏర్పడ్డారు. డబ్బు తో ఎవరినైనా కొనేయవచ్చనే దురాంకారంతో డబ్బు ,అదికారపార్టీ అండ చూసుకుని భూదందాకు తెరలేపారని సమాచారం. దీంతో అసైన్డ్ మెంట్, శిఖం , ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూములను, కిరికిరి లో ఉన్నటువంటి స్థలాలను స్వాధీనం చేసుకుని భూదందాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ భూములను కారుచౌకగా కొనుగోలు చేసి, వాటిని చదును చేసి , వెంచర్లు వేసి అమ్మేస్తున్నారు. నిబంధనలు అతిక్రమించిన సంఘటన లలో అధికారుల పై అధికార పార్టీ నాయకుల ద్వారా ఒత్తిడి తీసుకొస్తున్నాట్లు సమాచారం. అదేవిధంగా స్థానికులు ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులకు దిగడం, అట్రాసిటీ కేసు పెడతా అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న టు తెలుస్తుంది. వీరిపై కథనాలు రాయాలన్న వారిని ప్రశ్నించాలన్నా సాహసం చేయడమే అంటున్నారు స్థానికులు. ఈ నేపథ్యంలో ప్రజా పాలన ఆలాంటి ఓ స్థలానికి వెళ్లి పోటో సేకరించగా చంపుతాను అని బెదిరిస్తూ పోన్లు చేయడం పై వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. (మిగతా 2లో..)

హలో ....నీవు విలేఖరి వా...? నా భూమి కాడ వచ్చి పోటో తీసినవట బతుక బుద్ధి ఐతలేదారా..! నీకు ఎంత దైర్యం రా..! మావాళ్ళు ఎవరూ లేరక్కడా..ఉంటే నిన్ను అక్కడ నే తన్నే టొళ్ళు. మీరు వార్తలు రాస్తే ఏమైతదిరా..పీకుతారా.. జన్నారం మండలంలో ....విలేఖరుల ను అడుగి తెలుసు కో బిడ్డా...మెమెంటో తెలుస్తుంది. నీవు బతకాలంటే మాగురించి మరిచిపో.. నీ వార్తా వల్ల మాకేమన్న కావాలే.. నీ అంతు చూస్తాం బెదిరింపులు. ఈ సంఘటన పై మంచిర్యాల పిఎస్ లో విలేఖరి సోమవారం పిర్యాదు చేశారు.


మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ఆసిఫాబాద్ జిల్లా మార్చ్23 (ప్రజాపాలన. ప్రతినిధి): ఎల్ ఐ సి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన, కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి ని ప్రైవేటీకరణను చేసే యోచనను నిలిపివేయాలని, ఎల్ఐసి యాజమాన్యం పాలసీ బోనస్ రేటును పెంచాలని, పాలసీ ఆన్లైన్ అమ్మకాలను నిలిపివేయాలి అన్నారు. పెంచిన కమిషన్ ని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఏజెంట్ల కు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అలాగే ఏజెంట్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు వసంత్, సుభాష్, బట్టుపెల్లి అశోక్, వారణాసి శ్రీనివాస్ రావు, అడప సతీష్, తిరుపతి చారి, విశ్వనాథ్, మల్లేష్, సోమేశ్వర్, మారుతీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల వయోపరిమితిని పెంచడాన్ని నిరసిస్తూ

### టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోల్కర్ సాయిరాం



ఆసిఫాబాద్ జిల్లా మార్చి23 (ప్రజాపాలన, ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన వయోపరిమితి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పోల్కర్ సాయిరాం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాయిరాం మాట్లాడుతూ వయో పరిమితిని పెంచడం వలన తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు, విద్యార్థులకు, తీవ్ర అన్యాయం కలుగుతుందని ఇప్పటికే ఉన్నత విద్య చదివినా ఉద్యోగాలు లేకపోవడంతో కొంతమంది మానసికంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వయోపరిమితి పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చేస్తామన్నారు.

## పెట్రేగి పోతున్న రియల్ మాఫియా..!

(మొదటి పేజీ తరువాయి)

**కట్టడి చేయకుంటే పరిస్థితి చేయిదాటి పోతుంది**

రాష్ట్రంలో నియంత గా వ్యవహరించిన గుండాలు పలువురు పోలీసులకు చిక్కి కుక్క చావు చచ్చిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అదేవిధంగా రాజకీయ అండ తో చెలరేగిన గుండాలు జైలులో ఊచలు లెక్క పెట్టుకుంటున్న సంఘటన లు చూస్తున్నాం . తప్పు చేసినవారికి శిక్ష తప్పదు ఐనప్పటికీ ఈ లాంటి వారిని ఆదిలోనే కట్టడి చేయకుంటే పలు నేరాలు జరిగే అవకాశం ఉంటుంది. నడిరోడ్డుపై వామన్ రావు లాయర్ల హత్య అనంతరం ప్రశ్నించే గొంతుకల్లో కొంత భయం పుట్టుకొచ్చింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదంటే వేళ్లూనుకుని ఉన్న మాఫియాతో పాటు , అక్రమార్కులు ఆట కట్టించాలి. లేకుంటే ప్రజలు భయం గుప్పిట్లో బతకవలసి ఉంటుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించి జన్నారం మండలం లో ఏర్పాడుతున్న అక్రమ వెంచర్లు పై చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇపుడిపుడే నిర్మాణం అవుతున్న రియల్ మాఫియాని కూకటేల్లనుంచి అంతమొం దించాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## బడ్జెట్ పాఠశాలల యజమాన్యాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండ

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : బడ్జెట్ పాఠశాలల యజమాన్యాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కోంటున్న సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించిన సందర్భంగా మంగళవారం కుత్బుల్లాపూర్ మండల ట్రస్మా ప్రతినిధులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్, బడ్జెట్ పాఠశాలల ఫీజులు వారిగా క్యాటగరైజేషన్ చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి మంతెన లింగయ్య, కోశాధికారి కె.నర్సిరెడ్డి, జిల్లా ప్రతినిధులు ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, బాలారాజు, దుండిగల్ అధ్యక్షులు బర్మా ప్రవీణ్, మండల ప్రతినిధులు తిరుపతిరెడ్డి, పరశురామ్, బల్వంత్, పవన్, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, పలువురు సీనియర్ కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా బడ్జెట్ పాఠశాలల యజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో ... బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కోంటున్న సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించిన సందర్భంగా మంగళవారం ట్రస్మా మేడ్చల్ జిల్లా బడ్జెట్ పాఠశాలల యజమాన్యాల సంఘం అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. తమ సమస్యలను అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ఫ్రష్ట స్పోక్ పర్సన్ చింతల రామచందర్, జిల్లా సలహాదారులు సత్యారెడ్డి, వరప్రసాద్, ముఖ్య సలహాదారులు మండవ శ్రీనివాస్‌గౌడ్, జె.దయాకర్, సి.హెచ్.మహేష్, రవికుమార్, హన్మంత్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కృష్ణరెడ్డి, రాజేష్, నర్సింహులుగౌడ్, వివిధ మండలాల బడ్జెట్ పాఠశాలల యజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయానికి మై ములాయం చిత్రం చక్కని ఉదాహరణ

### – సామాజిక సేవ రత్న అవార్డు గ్రహీత భేరీ రామచందర్ యాదేవ





శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ బయోపిక్ '' మై ములాయం'' చిత్రం అనేక అవార్డులు- రివార్డులు సొంతం చేసుకుంది. జోషి ఎంటర్టైన్మెంట్' పతాకంపై రూపొందిన 'మై ములాయం' చిత్రాన్ని మంగళ వారం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ ప్రీవ్యూ థియేటర్ లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మీనా సేదీ మండల్, దర్శకుడు సువెన్దు రాజ్ ఘోష్, ములాయం పాత్రధారి అమిత్ సేదీ తదితరులను ఘనంగా సన్మానించారు. నిర్వాహకులు భరత్ కుమార్, కొత్త కుర్మా శివ కుమార్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పిలుపు మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మై ములాయం చిత్రం దేశంలోని ఉన్నతమైన విలువలు కలిగి ఉన్న రాజకీయం నాయకుడి కథ నేటి యువ నాయకులకు మార్గదర్శక మన్నారు. సమాజంలో విలువలతో కూడిన రాజకీయానికి ఈ చిత్రం ఒకఉదాహరణ అన్నారు. ఈ చిత్రాన్ని తెలుగు భాషల్లో అనువదించి రెండు తెలుగు రాష్ట్రాలలో విడుదల చేయాలని తెలుగు రాష్ట్ర ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల చారి. దైవజ్ఞ శర్మ .బాబా రాందేవ్ ప్రియశిష్యుడు స్వామి రామకృష్ణగురుజీ, ప్రముఖ న్యాయవాది బిక్షపతి యాదవ్, గజల్ శ్రీనివాస్, ఎర్ర గుడ్ల ప్రభాకర్ యాదవ్, రాగం సతీష్ యాదవ్, బాడీ బిల్డర్ రాజు యాదవ్ ,రవి యాదవ్, చంద్ర శేఖర్ యాదవ్, లవన్ కుమార్ చారి, శివ కుమార్ లతో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాల యాదవ సంఘం నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, చిత్ర ప్రదర్శనలో పాల్గొన్నారు.

# మసీద్ లో చోరీ





బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : బడంగ్ పేట్ కార్పొరేషన్ కు ఆదిభట్ల గ్రామానికి సమీపంలో ఉన్న దర్గా మసీదులో నిన్న రాత్రి పూట తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాలాపూర్ మండలం ఆర్ సి ఐ రోడ్డుకు సమీపంలో ఉన్న ఆదిభట్ల పీఎస్ పరిధిలో ఉన్నటువంటి దర్గా హజ్రత్ సయ్యద్ మీర్ హయత్ (షాషా ఖాలందర్ ఖాద్రీ ఖుద్రి సరా అభార్రు) మసీదులో రాత్రి సమయంలో గుట్ట వెనుక భాగం నుంచి తెలియని ఇద్దరు దొంగలు చొరబడి మసీదులోనీ హుండీలో ఉన్న డబ్బులు అదేవిధంగా అక్కడ కరెంటు వైర్లు బాక్సులు వగైరా వస్తువులు తీసుకొని ఉడాయించారు. మంగళవారం నాడు ఉదయము మసీద్ కేర్ టేకర్ సయ్యద్ అలీ ఖాదర్ మసీదు వచ్చిన వెంబడే మసీదు గేటు తాళం పగలగొట్టడం చూసి మసీదు సిబ్బంది వాళ్ళు కలిసి ఈ విషయాన్ని ఆదిబట్ల పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ ఇచ్చినారు. పోలీసులు ఆ ప్రదేశాన్ని పరిశీలించి సీ.సీ పుటేజ్ ద్వారా చోరీకి పాల్పడిన వ్యక్తులను పట్టుకుంటామని మసీదు పాలకులకు చెప్పి ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేస్తున్నట్లు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సి.ఐ నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ సయ్యద్ అలీ ఖాదర్, ఇమర్ మలిద్, అన్వర్ ఖాన్, షేక్ ముస్తఫా, మహమ్మద్ జుతేర్, మీర్ యు అలీ, మహమ్మద్ ఖాన్, ఉపేర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలు చేస్తున్న వ్యక్తుల అరెస్టు









ప్రజాపాలన – క్యాతనపల్లి, 23 మార్చి 2021 : పురపాలక సంఘం, రామకృష్ణాపూర్ పట్టణంలో గత కొద్ది రోజులుగా వరుస దొంగతనాలు చేస్తూ ప్రజలను, పోలీసులను ఉలిక్కిపడేలా చేసిన దొంగలను పట్టణ పోలీసులు చాకచక్యంగా వట్టకొని అరెస్ట చేశారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల డిసిపి ఉదయ్ కుమార్, ఏసిపి రహెమాన్, మందమర్రి సిఐ మహేష్ తో కలిసి వివరాలు వెల్లడించారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు అనుమానితులను పట్టుకొని విచారించగా దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులు 16 దొంగతనాలు చేయగా రామకృష్ణాపూర్‌లో 8, మందమర్రిలో 5, కాసిపేట 2, మంచిర్యాలలో 1 దొంగతనాలు కాగా మొత్తం 830 గ్రాములు బంగారం పోగా, 1 కేజి 831 గ్రాములు వెండి పోయిందని అన్నారు. నిందితుల వద్ద నుండి 750 గ్రాముల బంగారం, 800 గ్రాముల వెండిని స్వాధీనపర్చుకున్నట్లు పేర్కొన్నారు. వీటి విలువ సుమారు ముప్పైనాలుగు లక్షల ఇరవైనాలుగువేల ఎనిమిది వందల రూపాయలుగా ఉన్నట్లు తెలిపారు. టివి, సామాన్లను స్వాధీనపర్చుకున్నట్లు తెలియజేశారు. నిందితులు జగ్ దల్ పూర్ గ్రామస్తులు. సూరజ్ శెట్టి మొదటి నుండి నేరచరిత్ర కలిగిన వ్యక్తి అని అన్నారు. మంచిర్యాలలో ఇల్లు తీసుకొని భార్యతో కలిసి ఆటోలో తిరుగుతూ ఇంటికి, గేటుకు తాళం వేసి ఉన్న ఇండ్లను గమనిస్తూ దొంగతనాలు చేస్తారని తెలిపారు. నిందితుడు సూరజ్ శెట్టి పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. త్వరలోనే నిందితున్ని పట్టుకుంటామని అన్నారు. దొంగలను పట్టుకునేందుకు రామకృష్ణాపూర్ ఎస్సై కటికె రవిప్రసాద్, మందమర్రి ఎస్సై భూమేష్ లతో పాటు చాకచక్యంతో దొంగలను పట్టుకున్న మందమర్రి సిఐని రామగుండం కమీషనర్ వి. సత్యనారాయణ అభినందించినట్లు తెలియజేశారు. దొంగలను పట్టుకునేందకు కృషిచేసిన ఎస్సై రామారావు, ఏఎస్ ఐ వెంకటరెడ్డి, జంగు, శ్రీనివాస్, మార్కండేయ, దుర్గప్రసాద్, స్వాతి, రాజమొుగిలిలకు రివార్డులు అందజేశారు. పట్టుకున్న నిందితులను వివిధ సెక్షన్ల పై కేసులు నమోదు చేస్తునట్లు పేర్కొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ మేయర్‌కు కృతజ్ఞతలు

కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం కెసిఆర్ ఉద్యోగులకు పిఆర్‌సి పెంచిన సందర్భంగా మంగళవారం జీహెచ్ఎంసీ సీఓలు, విఆర్‌పిల యూనియన్ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌పిల యూనియన్ అధ్యక్షులు సాయి, కార్యవర్గ సభ్యులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు. విఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.





## భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును అమలు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్,కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలకిషన్, అశోక్ అదనపు కలెక్టర్ రాంబాబు కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 23 ప్రజా (పాలనప్రతినిధి, ప్రతినిధి), : భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ను పకడ్బందీగా అమలు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలకిషన్, దూడల అశోక్ మేస్త్రీలు సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996లో భవన నిర్మాణ కార్మికులకు రక్షణ కవచంగా ఉన్న వెల్ఫేర్ బోర్డు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడులు గా మార్చాలని, రైతులకు మూడు చట్టాలను తెచ్చి రైతాంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ చేతిలో పెట్టి ప్రయత్నం చేస్తుందనన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు నుండి నిధులు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే బోర్డులో పేర్లు నమోదు చేసుకున్నవారు వెల్ఫేర్ గోల్డ్ అంటే తెలియని భవన నిర్మాణ కార్మికులు ఎంతో మంది ఉన్నారన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని వెల్ఫేర్ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు అందే విధంగా ప్రతి ఒక్కరికి కార్డు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా సమయములో వెల్ఫేర్ బోర్డు లో పేరు నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి రూ 1500, టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తానని మాట ఇచ్చి, ఇప్పటివరకూ ఆ డబ్బులు ఇవ్వక పోవడం శోచనీయమన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న 1500 రూ, కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 62 వేల కోట్ల రూ, వెల్ఫేర్ బోర్డు నుండి దారి మళ్ళించి రాష్ట్రాలకు ఇవ్వకపోవడం, పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు చేయడం, మానుకోవాలన్నారు. పెరుగుతున్న ఇసుక, సిమెంటు, రాడ్, ధరల నియంత్రణ ప్రభుత్వం చేతిలో ఉండాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రామ్ చందర్, రవి,వెంకన్న, తిరుపతి, లు ఉన్నారు.

## కరోనా కట్టడి చర్యల్లో కేసీఆర్ సర్కార్ విఫలం:విజయశాంతి

(మొదటి పేజీ తరువాయి)

విద్యా సంస్థల మూసివేతకు నిర్ణయం తీసుకున్నార ని, కానీ, మిగిలిన చోట్ల కట్టడికి ఏం చర్యలు తీసుకున్నారన్నది గమనిస్తే శూన్యమని విమర్శించారు. సూర్యాపేటలో సోమవారం జరిగిన కబడ్డీ పోటీల సందర్భంగా చోటు చేసుకున్న ప్రమాదాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నిర్వహణ తీరు చూస్తే ప్రధానంగా రెండు తప్పులను అందరూ ఎత్తి చూపుతున్నారని ఆమె అన్నారు. ఇక్కడ కోవిడ్ నియంత్రణ చర్యలేవీ తీసుకోలేదని, గ్యాలరీ సామర్థ్యాన్ని పరీక్షించడంలో నిర్వాహకులు, అధికారులు విఫలమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. ఈ ఒక్క చోటే కాదు, తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా కోవిడ్ కట్టడికి తగిన చర్యలు అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. అధికారులకు సరైన మార్గదర్శకాలు ఇచ్చి పరిస్థితి అదుపు తప్పకుండా చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పక్కనే ఉన్న మహారాష్ట్రలోని పరిస్థితుల్ని చూసైనా తెలంగాణ సర్కారు మేలుకోవడం లేదన్నారు. ఈ పాలకుల పాపాన్ని ప్రజలు అనుభవించాల్సి వస్తుందేమోనన్న ఆందోళన కలుగుతోందని వాపోయారు.

## నేటి నుండి విద్యాసంస్థలు బంద్

(మొదటి పేజీ తరువాయి)

కోసం ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు బంద్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

**వైద్య కళాశాలలకు మినహాయింపు**

ఈ మూసివేత ఆదేశాలు వైద్య కళాశాలలు మినహాయించి.. రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లు, గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలన్నింటికీ వర్తిస్తాయి.

**ఆన్‌లైన్ క్లాసులు యథాతథం**

విద్యార్థులకు గతంలో నిర్వహించిన మాదిరిగానే ఆన్‌లైన్ క్లాసులు యథాతథంగా కొనసాగుతాయి. ప్రభుత్వం కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలకు రాష్ట్ర ప్రజలందరూ సహకరించాలని, విధిగా మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, శానిటైజేషన్ తదితర జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటన చేశారు.



## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్‌డిఓ కొమురయ్య

మహబూబాబాద్ జిల్లానెల్లికుదురు మార్చి 23 : తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ ఆర్ డి ఓ కొమురయ్య నెల్లికుదురు మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు తొర్రూర్ మహబూబాద్ ఆర్ డి ఓ కొమరయ్య తెలిపారు మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో వివిధ అంశాలపై తాసిల్దార్ రమేష్ తో కలిసి రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు అంశాలను కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ప్రభుత్వ భూమి మీసేవ ధరణి వెబ్సైట్ తదితర అంశాలపై సమస్యలు ఏమైనా ఉన్నాయా పనులు ఎంతవరకు జరుగుతున్నాయని సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే సత్వరమే పరిష్కరించాలని అన్నారు రెండు పెండింగ్ సమస్యలను ఉంటేసమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ డిప్యూటీ తాసిల్దార్ కాసిం ఎన్ఆర్ఐ మల్లయ్య రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## మోటమర్రిలో కరోనా టెస్టులు



మధిర మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణలో మళ్లీ కరోనా కొత్త కేసులు వెలుగు చూస్తున్న నేపథ్యంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అప్రమత్తమైంది. దీనిలో భాగంగా ఈ రోజు బోనకల్ మండలం మోటమర్రి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల ఆవరణంలో గ్రామ సర్పంచ్ కేతినేని ఇందు ఆధ్వర్యంలో కోవిడ్ -19 మొబైల్ టెస్టింగ్ వాహనం ద్వారా జిల్లా కో-ఆర్డినేటర్ సుబ్బారావు సమక్షంలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది 68 మంది విద్యార్థులకు, 30మంది గ్రామస్తులకు మొత్తం 98 మందికి కరోనా ర్యాపిడ్ టెస్ట్ లు నిర్వహించారు. అందరికి నెగిటివ్ వచ్చాయి.కరోనాను అడ్డుకోవాలంటే ప్రతి ఒక్కరు 'శానిటైజర్.. మాస్క్.. భౌతికదూరం' వంటివి పాటించటం తప్పనిసరి అని వైద్యారోగ్యా శాఖ సిబ్బంది గ్రామస్తులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్,ఆశ వర్కర్లు,ఎ. యన్.ఎం, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఇద్దరు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు




బెల్లంపల్లి 23 మార్చి ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణములోని 14 వ వార్డ్ పరిదిలోని అపోలో వెల్డింగ్ షాప్ ప్రక్కన గల చిన్నసముద్రం అనే పాపుడాలు తయారు చేసి అమ్ముకునే తమిళనాడుకు చెందిన వ్యక్తి మరియు కూలి పనికోసం వచ్చిన మరో వ్యక్తి కొండు వెంకటేష్ ( మైలారం (గ్రామం) అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆకుతోట మొండి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.స్థానికులు పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం క్రోత్తగా నిర్మిస్తున్న గృహ అవసరాలకోసం ప్రహరీ గోడ మూలనవున్న ఇనుప పైపులను బయటికి తీస్తుండగా పైనవున్న 11 కే వి, విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో కూలి ఆకు తోట మొండి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాలను పోస్టు మార్టం కోసం తరలించారు.ఇదిలా ఉండగా బ్రతుకు దెరువు కోసం 40 సంవత్సరాల క్రితం వచ్చి తాను బ్రతుకుతూ మరో పది మందికి ఉపాధి కల్పించిన వ్యక్తి చిన్న సముద్రం అప్పటివరకు అందరితో మాట్లాడిన వ్యక్తి అకస్మికంగా మృతిచెందటం తో తనవద్ద పనిచేస్తున్న మహిళలు జీర్ణించుకోలేక కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారూ, చనిపోయిన చిన్న సముద్రంకు బా ర్యా,ముగ్గురు ఆడ పిల్లలు, ఈతను తమిళనాడు రాష్ట్రం మదురై జిల్లాలోని పల్లెటూరుగా తెలిసింది.తనకూతురు శ్రీమంతం కార్యక్రమానికి భార్య నిన్ననే వారి ఊరు చేరుకున్నదని మరో రెండు రోజుల తర్వాత తాను వెళ్ళటానికి సిద్దమవుతున్న తరుణంలో అకస్మికంగా విద్యుత్ షాక్ తో మృతిచెందటమ్ పలువురిని కంటతడి పెట్టించింది.

## గిరివికాస్ పెండింగ్ పనులను 3 రోజులలో పూర్తి చేయాలి




జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, లిలి ఆసిఫాబాద్ జిల్లా మార్చి23 (ప్రజాపాలన, ప్రతినిధి): జిల్లాలో పెండింగ్లో ఉన్న గిరి వికాస్ పనులను సంబంధిత శాఖ అధికారుల సమన్వాయంతో 3 రోజులలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి భవిష్ మిశ్రా తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో గిరి వికాసం, ఎకనామిక్ సపోర్ట్ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరి వికాసం పనులు మూడు రోజులలో పూర్తి చేయాలని విద్యుత్ శాఖ, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ. అధికారులను ఆదేశించారు. ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ లో భాగంగా పెండింగ్లో ఉన్న 95 యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సంబంధిత బ్యాంకుల అధికారులకు సూచించారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషనర్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ చెంచు రామయ్య, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మన్నెమ్మ, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నవజీవన్, డి పి ఎం రామకృష్ణ, విద్యుత్ ఈ ఈ, డి ఈ, ఏఈలు, సంబంధిత శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గొర్రెల పెంపకం శిక్షణ సంస్థ ఏర్పాటు చేయండి



### ప్రపంచంలో గొర్రెల పెంపకంలో భారత్ రెండో స్థానంలో ఉంది చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజీత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 ( ప్రజా పాలన ) : గొర్రెల పెంపకంతో అనేక ఆర్థిక లాభాలు ఉన్నాయని చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. మంగళవారం లోక్ సభలో 377 నిబంధన కింద సభాపతి డాక్టర్ ( ప్రొఫెసర్) కిరీటి ప్రేంజిభాయి సోలంకి ద్వారా సంబంధిత మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో గొర్రెల పెంపకంలో భారత్ రెండో స్థానంలో ఉందని గుర్తు చేశారు. గొర్రెల పెంపకంతో అనేక ఆర్థిక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. మాంసం, ఊలు, ఎరువు, పాలు ఇలా అనేక ఆర్థిక లాభాలు ఉన్నాయని వివరించారు. గొర్రెల మాంసం, ఎరువుకు చాలా డిమాండ్ ఉందని వివరించారు. గొర్రెల పెంపకం అనేది సుమారు 5లక్షల మంది పేదలకు జీవనోపాధిగా లభిస్తుందన్నారు. గొర్రెల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులపై అవగాహన లేకపోవడంతో ఆదాయాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేత భూమి, వలసలను తగ్గించడం వల్ల గొర్రెలకు ఆరోగ్య సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గొర్రెల సంఖ్యలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని లోక్ సభ వేదికగా కేంద్రాన్ని కోరారు. ఈ సంస్థ ద్వారా గొర్రెల పశుగ్రాసం, టీకా, మందులు, యాంటెల్మింటిక్స్(నట్టల నివారణ మందులు), పెంపకదారులకు శిక్షణ, ప్రదర్శన, శిక్షణ కేంద్రాలుగా పనిచేయడానికి గొర్రెల హాస్టళ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎం ఎల్ ఏ రఘునందన్ చారి జన్మదిన వేడుకలు



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : హోరాహోరి లో దుబ్బాక ఎన్నికల్లో నూతన నాంది పలికి ఎమ్మెల్యే గా గెలిచిన రఘునందన్ చారి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి 29 వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవి నాయక్ (దంపతులు) రఘునందన్ చారి నివాసంలో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు పూల బుగ్గే ఇచ్చి శాలువాలతో సన్మానించి ఇలాంటి జన్మదిన వేడుకలు 100 పుట్టినరోజులు చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఎమ్మెల్యే రఘునందన్ చారి మాట్లాడుతూ..... బీజేపీ కార్యకర్తలు ఎల్లవేళలా రామదండుల నా వెంబడి ఉన్నంతవరకు అన్యాయాన్ని ఎదిరిస్తూ న్యాయాన్ని నిలబడతానని ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తానని చెప్పారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు యువకులు నన్ను ఆశీర్వదించటానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కార్యకర్తలు, యువకులు అభిమానులు శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాసదే విజయం

బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన : హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని ఎన్నికలలో తెరాస పార్టీ అభ్యర్థి మాజీ పి.వి నరసింహారావు గారి కూతురు వాణి దేవి గెలుపుకు ప్రధాన పాత్ర పోషించిన మన తెలంగాణ విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రా రెడ్డి తమ నివాసంలో కలిసి పూల బుగ్గ తో శుభాకాంక్షలు తెలిపారు, నాదర్గుల్ ది భాగ్యనగర్ సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నరసింహ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణారెడ్డి, తెరాస పార్టీ నాయకులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయండి

### భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన అఖిలపక్ష నాయకులు



మధిర మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో రైతులు చేస్తున్న దీక్షకు మద్దతు తెలుపుతూ ఈనెల 26 నిర్వహించనున్న భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఐ సిపిఎం పట్టణ కార్యదర్శులు బెజవాడ రవిబాబు ,శీలం నరసింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగా ఉన్న నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు రైతు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. దానిలో భాగంగా ఈనెల 26వ తేదీన నిర్వహించనున్న భారత్ బంద్ కు అన్ని ఉద్యోగ ,కార్మిక సంఘాలు, వర్తక వాణిజ్య వ్యాపారులు సహకరించి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు కర్నాటి రామారావు, అద్దంకి రవి కుమార్ , జహంగీర్ మద్దాల ప్రభాకర్, పడి కంటి మురళి, చెరుకూరి వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ విధిగా వేయించుకోవాలి:మాజీ ఎమ్మెల్యే ఎం.బిక్షపతి యాదవ్




శేర్లింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేర్లింగంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎం.బిక్షపతి యాదవ్ మంగళవారం గచ్చిబౌలిలోని హిమగిరి హాస్పటల్లో కోవిడ్ నిరోధక వ్యాక్సిన్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ బాధ్యత గల ప్రతి పౌరుడు కోవిడ్ మహమ్మారిని తరిమి కొట్టాలంటే విధిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. ఈ వ్యాక్సిన్ ద్వారా ఎలాంటి ఆరోగ్య ఏర్పడవని అన్నారు.

## పొంగులేటి క్యాంప్ ఆఫీసులో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### ఉద్యోగుల కళ్ళల్లో ఆనందం నింపిన కెసిఆర్. తుంబుర దయాకర్ రెడ్డి



ఖమ్మం (ప్రజాపాలన ప్రతినిధి)మార్చి 23 :ఖమ్మం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు 30 శాతం పిఆర్సీ ప్రకటించడం పట్ల ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబుర దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తూ ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పిఆర్సి శాసనసభ వేదికగా సీఎం కేసీఆర్ ప్రకటించిన ఉద్యోగుల కళ్ళల్లో ఆనందం అన్నారు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులకు పిఆర్సి రూపంలో సీఎం కేసీఆర్ వరాలు కురిపించారన్నారు. దేశంలో ఎక్కడా లేనట్లుగా ఉద్యోగులకు రాయితీలను కెసిఆర్ ప్రకటించారన్నారు కరోనా క్లిష్ట సమయంలో ను ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చారు అన్నారు 30 శాతం ట్రీట్మెంట్ ను రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వర్తింప చేయడం సహా పవిత్రమైన నిర్ణయమన్నారు ఉద్యోగుల రిటైర్మెంట్ సమయంలోనూ 58 నుంచి 60 ఏళ్లకు పెంచటం సిపిఎస్ ఉద్యోగులకు కుటుంబాలకు పెన్షన్ సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు కేజీబీవీ విద్యా సంస్థల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు 180 రోజుల్లో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ప్రకటించటం సంతోషకరమన్నారు.. అంతర్ జిల్లాల ఉద్యోగుల బదిలీలు ఏపీకి చెందిన ఉద్యోగులను పంపించడానికి అనుమతించటం గొప్ప నిర్ణయమన్నారు ఉద్యోగులకు ప్రమోషన్లు రిటైర్మెంట్ గాడ్ మీటింగ్ 12 లక్షల నుంచి 16 లక్షల వరకు పెంచి అందించ బోతున్నారు..ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు టీఆర్ఎస్ నాయకులు. వడ్డెబోయిన శ్రీనివాస్, ఒంటి కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కొప్పెర ఉపేందర్, దొడ్డ నగేష్, తదితరులు పాల్గొన్నారు



ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 24, మార్చి 2021

# 'విద్యుత్' వైపరీత్యమే చమోలీ విపత్తు

విశాల భారత భూఖండం కింద ఒక బృహత్ టెక్టానిక్ ప్లేట్ (విరూపకారక ఫలకం- భూపటలంలోని శిలాపదార్థం విచ్ఛిన్నమవడం, వంపులు తిరగడాన్ని విరూపకారక ప్రక్రియ అంటారు) ఉంది. 'ఇండియన్ ప్లేట్'గా ఇది సుప్రసిద్ధం. భూ భ్రమణం కారణంగా ఈ ప్లేట్, అంటే, పెద్ద భూభాగం నిరంతరం ఉత్తర దిశగా చలిస్తుంటుంది. ఒక సెంట్రీఫ్యూగల్ మెషీన్ (అపకేంద్రక యంత్రం)లో ఏ పదార్థమైనా పై స్థాయికి చేరే విధంగా భారత్ భూఫలకం నిరంతరం ఉత్తర దిశగా కదులుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అలా కదులుతూ ఇది టిబెటన్ ప్లేట్‌ను ఢీకొంటుంది. ఈ రెండు బృహత్ భూఫలకాల మధ్య ఒత్తిడి హిమాలయాల నిరంతర ఊర్ధ్వ చలనానికి దారితీస్తుంది. అంతేకాదు, భూకంపాలకు, మరీ ముఖ్యంగా ఉత్తరాఖండ్‌లో భూప్రళయాలకు దారితీస్తోంది. ఫలితంగా ఉత్తరాఖండ్‌లో ప్రతి పది సంవత్సరాలకు కనీసం ఒకసారి పెను భూకంపం సంభవిస్తుంది. అయితే గత ఇరవై సంవత్సరాలుగా తీవ్ర భూకంపాలు ఏవీ సంభవించలేదు. కారణమేమిటి? బహుశా తెహ్రీ జలాశయంలో అపారంగా నిల్వ ఉన్న నీరు భారత, టిబెటన్ బృహత్ భూఫలకాల మధ్య ఒత్తిడిని నిభాయించడమే కావచ్చు. అయినప్పటికీ భారత భూఫలకం టిబెటన్ భూ ఫలకాన్ని ఢీ కొనటం కొనసాగుతూనే ఉంది. పర్యవసానంగా రాబోయేకాలంలో మరింత భయానకమైన భూకంపం సంభవించే అవకాశం ఎంతైనా ఉంది. టెక్టానిక్స్ (భూపటలంలోని చలనాలకు కారణమయ్యే అంతర్జనిత ప్రక్రియలు) మూలంగా భూపాతాలు సంభవిస్తుంటాయి. ఈ ఘటనల్లో వివిధ భౌతిక పదార్థాలు పెద్దఎత్తున నది గర్భంలో నిక్షిప్తమవుతాయి. కాల క్రమంలో గంగా ప్రవాహం వాటిని మైదానాలకు తీసుకువెళుతుంది. ఇదొక ప్రాకృతిక చర్య. నిరంతరంగా కొనసాగవలసిన చర్య. ఇందు కోసం గంగాప్రవాహం స్వేచ్ఛగా సాగి పోతుండడం అవశ్యం. జల విద్యుదుత్పాదనకు నదులపై నిర్మిస్తున్న బ్యారేజీలు, డ్యాంలు నదిలో స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. 2013 కేదార్‌నాథ్‌లో సంభవించిన విలయంపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పర్యావరణ మంత్రిత్వశాఖ ఒక కమిటీని నియమించింది. 2013 విపత్తులో సంభవించిన పెనునష్టం అంతా జల విద్యుదుత్పాదన ప్రాజెక్టులకు ఎగువున లేదా దిగువున సంభవించిందని ఆ కమిటీ నివేదిక పేర్కొంది. అసాధారణ స్థాయిలో కుండపోత వర్షాలు కురవడం దీనికి కారణం కాదని నిర్మాణమైన, నిర్మాణంలో ఉన్న పలు విద్యుదుత్పాదన ప్రాజెక్టుల వల్ల మందాకిని, అలకనంద నదులలో స్వేచ్ఛా ప్రవాహానికి అంతరాయం కలగడమే వల్లే కేదార్‌నాథ్‌లో మహా విపత్తుకు కారణమని ఆ కమిటీ స్పష్టం చేసింది. ఇది సంపూర్ణ సత్యం. రిషిగంగ, ధౌలిగంగా నదులలో స్వేచ్ఛాప్రవాహానికి రిషి గంగ, తపోవన్ విష్ణుగాడ్ విద్యుదుత్పాదన ప్రాజెక్టులు అవరోధంగా పరిణమించినందునే ఇటీవల చమోలీలో భయానకస్థాయిలో మంచు చరియలు విరిగిపడి జలప్రళయం సంభవించింది. ప్రస్తావిత రెండు విద్యుదుత్పాదన ప్రాజెక్టులూ ఆర్థికంగా లాభసాటి కాదని నిపుణులు హెచ్చరించినప్పటికీ ఉత్తరాఖండ్ ప్రభుత్వం వాటి నిర్మాణాన్ని చేపట్టింది! సరికొత్త విద్యుత్ ప్రాజెక్టులు ఉత్పత్తి చేసే విద్యుత్ ధర ప్రస్తుతం యూనిట్‌కు 7 నుంచి 10 రూపాయల వరకు ఉంది. సరే, పర్యావరణ పరమైన వ్యయాలు తక్కువేమీ కావు కదా. అయితే వీటిని విద్యుత్ ధర నిర్ణయంలో పరిగణనలోకి తీసుకోరు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు ప్రతిపాదిత కోట్లిభెల్-1బి ప్రాజెక్ట్ ఉత్పత్తిచేసే విద్యుత్ ధర యూనిట్‌కు రూ.18గా ఉంటుంది. మరి సౌర విద్యుత్ యూనిట్ కేవలం రూ.3కే లభిస్తుంది. దీనితో ఒక సమస్యేమిటంటే సౌరశక్తి పగటిపూట మాత్రమే ఉత్పత్తి అవుతుంది. ఉదయం, ఆ తరువాత సాయంత్రం మాత్రమే విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే సమయాలు. సూర్యుడు నడినెత్తిన ఉన్నప్పుడు ఉత్పత్తి అయ్యే సౌరవిద్యుత్‌ను యూనిట్‌కు యాభై పైసల అదనపురుసుముతో సరఫరా చేయడం ద్వారా ఉదయం, సాయంత్రం అవసరాలకు వినియోగించుకోవచ్చు. అంటే సౌర విద్యుత్ యూనిట్ రూ. 4 కంటే తక్కువ ధరకే లభ్యమవుతుంది. అయినప్పటికీ ఉత్తరాఖండ్ ప్రభుత్వం జల విద్యుదుత్పాదన ప్రాజెక్టులను విచక్షణారహితంగా నిర్మిస్తోంది! విద్యుదుత్పాదన ప్రాజెక్టులకు బదులుగా గంగానదీ తీరప్రాంతాలలో సాఫ్ట్‌వేర్ పార్కులు, విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, కంప్యూటర్ సెంటర్‌ల ఏర్పాటుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం పూనుకోవాలి. తద్వారా గంగా జలాల మహిమాన్విత మానసిక, ఆధ్యాత్మికశక్తిని ఉపయోగించుకోవడం, సంపూర్ణంగా వినియోగించుకోవడం సాధ్యమవుతుంది. విద్యుదుత్పాదన ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపివేయడం హిమాలయాలలోని పర్యావరణంపై పడుతున్న భారాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. ఉత్తరాఖండ్ యువజనులకు నర్సులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, ప్రోగ్రామర్లుగా ఉద్యోగాలు లభించి జీవితోన్నతిని సాధించగలుగుతారు. ప్రస్తుతం వారు తక్కువ వేతనాలు వచ్చే ఉద్యోగాలతో సంతృప్తి పడవలసివస్తోంది. ప్రాజెక్టుల నిర్మాణం జరిగే పది సంవత్సరాల పాటు మాత్రమే వారికి ఆ ఉద్యోగ వసతి ఉంటుంది. సేవల రంగాన్ని ప్రోత్సహించడం కంటే జల విద్యుదుత్పాదన ప్రాజెక్టుల నిర్మాణానికే ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వడం సబబుగా లేదని చెప్పక తప్పదు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇలా వ్యవహరించడానికి కారణమేమిటి? విద్యుదుత్పాదన ప్రాజెక్టులకు పర్యావరణ, అటవీశాఖల అనుమతులు తప్పనిసరిబీ భూ సేకరణ విషయం గురించి చెప్పనవసరం లేదు. ఈ కార్యకలాపాలలో ప్రభుత్వాధికారులకు కీలకపాత్ర ఉంటుంది. సేవలరంగాన్ని అభివృద్ధిపరచడంలో ప్రభుత్వ ఉపేక్షకు ప్రధాన కారణం సాఫ్ట్‌వేర్ కంపెనీల అధిపతులు విద్యుదుత్పాదన ప్రాజెక్టుల కాంట్రాక్టర్ల వలే అధికారవర్గాలకు తలొగ్గరు. ఇది అధికారులకు, వారి రాజకీయ యజమానులకు సుతరామూ ఇష్టం లేదు. ప్రపంచ, పర్యావరణ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని నదులకు హాని చేస్తూ ప్రాకృతిక ఉత్పాతాలకు కారణమవుతున్న జల విద్యుదుత్పాదన ప్రాజెక్టుల నిర్మాణానికి ఉత్తరాఖండ్ ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పాలి.




## నేటి ప్రజాస్వామ్యం

నాడు ప్రజల చేత
ప్రజల కొరకై
ఎన్నుకోబడిన తీరు
నేటి సంగతులు
రాతి మనస్తత్వాలు
స్వార్థ చింతనలు
వ్యర్థ ఆరోపణలు
పరపతికే పగ్గం
బడుగు బలహీన వర్గం
ఏకరువుకే అంకితం
ఇది ప్రజాస్వామ్యమైనా
ఇక్కడ రాజే శాసనమై
గీత గీసే పరిస్థితులు
ఎన్నిక ముందు
వందన సమర్పణలు
మన్నిక లేని వాగ్దానాలు
నమ్మించే సూక్తులు
చేత పగ్గం పట్టగానే
సగటు వ్యవస్థను
అదిలించే తీరులు
బెదిరించే వింత మార్పులు
హక్కులపై పిడిగుద్దులు
సమ్మెలపై నిందల ముళ్లు
ప్రజా స్వేచ్ఛను కప్పేసి
స్వతంత్రాన్ని మరిపించే
వికృతి చేష్టాపాలనలు
ప్రజా సవ్య పాలన సాగిస్తేనే
ప్రజాస్వామ్యం బతుకుతుంది

...బ

# భారతీయ బీమా ప్రై'వేటు'

1938 ఇన్సూరెన్సు చట్టాన్ని సవరించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇన్సూరెన్సు కంపెనీల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పరిమితిని 49 శాతం నుండి 74 శాతానికి పెంచుతూ చట్టాన్ని సవరించనున్నారు. భారతీయ బీమా రంగం మీద ప్రజల అదుపును తగ్గించే ప్రక్రియ అమలులో మరో అడుగు ముందుకు పడింది. ఈ సవరణ గనుక ఆమోదం పొంది అమలయితే మన దేశంలో జరిగే ఇన్సూరెన్సు వ్యాపారంలో అత్యధిక భాగం విదేశీ పెత్తనం కిందకు పోతుంది.దేశానికి ఆర్థిక స్వావలంబన ఉండాల్సిందేనంటూ వాదించే స్వదేశీ జాగరణ్ మంచ్ వంటి తన భాగస్వాములను సంతృప్తి పరచాలి కదా. అందుకే విదేశీ పెత్తనంలోకి ఇన్సూరెన్సు కంపెనీలు పోయినా, వాటిపై స్వదేశీ పర్యవేక్షణ ఉంటుందని ఆర్థిక మంత్రి వారిని ఊరడించారు. ఆ కంపెనీల బోర్డుల్లో కీలక స్థానాల్లో ఉండేవారు, మెజారిటీ బోర్డు సభ్యులు భారతదేశంలో నివసించేవారై ఉండాలన్న నిబంధనను, కనీసం 50 శాతం బోర్డు సభ్యులు స్వతంత్ర సభ్యులై వుండాలన్న నిబంధనను, లాభాల్లో కొంత శాతం (ఎంత శాతమో నిర్దిష్టంగా పేర్కొనలేదు) మన దేశంలోనే రిజర్వు కింద ఉంచాలన్న షరతును విధిస్తామని ప్రకటించారు. ఆ విషయం ప్రకటిస్తూ చేసిన బడ్జెట్ ప్రసంగం లోనే కనీసం ఒక సాధారణ బీమా సంస్థను ప్రైవేటీకరించాలని నిర్ణయించినట్టు ఆర్థిక మంత్రి చెప్పారు. అదే ప్రసంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎల్ఐసి వాటాలను స్టాక్ మార్కెట్‌లో అమ్మకానికి పెట్టనున్నట్టు తెలిపారు. అందుకవసరమైన చట్ట సవరణ చేయనున్నట్టు తెలిపారు.ఇంతవరకూ వాడుతున్న 'పెట్టుబడుల ఉపసంహరణ' అన్న పదాలకు బదులు సాధారణ బీమా విషయంలో 'ప్రైవేటీకరణ' అన్న పదాన్ని ఆర్థిక మంత్రి ఉపయోగించడం ప్రభుత్వ దృక్పథంలో వచ్చిన గుణాత్మకమైన మార్పును సూచిస్తోంది. పెట్టుబడుల ఉపసంహరణ కు రెండు లక్షణాలు ఉంటాయి. (1) యాజమాన్యంలో మెజారిటీ ప్రభుత్వం వద్దే ఉంటుంది. (2) వాటాల అమ్మకం జరిగిన తర్వాత కూడా ఆ సంస్థ కార్యకలాపాలపై అదుపు ప్రభుత్వం వద్దే ఉంటుంది. సంస్థలో కొంతమేరకు ప్రైవేటు యజమానుల వాటాలు గనక ఉన్నట్టైతే అటు ప్రభుత్వాన్ని, ఇటు సంస్థ యాజమాన్యాన్ని కాస్త క్రమశిక్షణలో పెట్టడానికి వీలవుతుందన్నది పెట్టుబడుల ఉపసంహరణ సమర్థకులు చెప్పే వాదన. అయితే ఇప్పుడు ఆ పదాన్ని విడిచిపెట్టేశారు. 'వాటాల అమ్మకం ద్వారా పెట్టుబడులకు అవసరమైన మూలధనాన్ని సమకూర్చుకోవచ్చు' అని ఇప్పుడు చెప్తున్నారు. బడ్జెట్ ఖర్చులకు కావలసిన ధనాన్ని సమకూర్చుకుంటూనే...మరోవైపు ద్రవ్యలోటు అదుపులో ఉండేలా చూసుకోవచ్చును అని సమర్థించుకుంటున్నారు. ఆర్థిక రంగంలో లాభాలు ఆర్జించడానికి చూస్తున్న కార్పొరేట్లను సంతృప్తి పరచడంతోబాటు, బడ్జెట్ ఖర్చుకు అవసరమైన ధనాన్ని సమకూర్చుకోడానికి ఇన్సూరెన్సు సంస్థలను గంపగుత్తగా అమ్మేస్తున్నారు. జీవిత బీమా వ్యాపారంలో ప్రస్తుతం ఎల్ఐసి తోబాటు మరో 23 కంపెనీలు ఉన్నాయి. సాధారణ బీమా రంగంలో 4 ప్రభుత్వ రంగ సంస్థలతోబాటు 30 ప్రైవేటు కంపెనీలు ఉన్నాయి. ఎక్కువ ప్రైవేటు కంపెనీల్లో విదేశీ కంపెనీల భాగస్వామ్యం ఉంది. ఇది సరళీకరణ విధానాల పర్యవసానమే. ఇప్పుడు తీసుకొస్తున్న కొత్త మార్పు వలన ఈ విదేశీ కంపెనీలకు మెజారిటీ వాటాలు పొందే అవకాశం లభిస్తుంది. అంటే మన దేశీయ ఇన్సూరెన్స్ వ్యాపారం మీద విదేశీ ఆధిపత్యం పెరుగుతుంది. మొదట్లో ఎక్కువ కంపెనీల మీద ఆధిపత్యం పెరిగితే, క్రమంగా మొత్తం వ్యాపారంలో ఎక్కువ భాగం వారి ఆధిపత్యం కిందకు పోతుంది.తొలుత జీవిత బీమా, సాధారణ బీమా వ్యాపారం మీద నేరుగా ప్రభుత్వమే అదుపు కలిగి వుంది. ఆ తర్వాత దశలో ఐఆర్‌డిఎ (ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ) నిర్దేశించిన మార్గదర్శకాలకు, ప్రమాణాలకు స్వయంగా కట్టుబడి వ్యవహరించే కంపెనీలు నడిపే




వ్యాపారంగా మారింది. ఈ ప్రమాణాలలో పెట్టుబడికి సంబంధించినది ఒకటుంది. పట్టాదారులకు చెల్లించవలసిన బీమా మొత్తంకన్నా అదనంగా బీమా సంస్థ వద్ద చేరే మిగులులో కొంత భాగం రిజర్వు నిధిగా తప్పనిసరిగా ఉంచాలన్నది ఆ నిబంధన.అయితే ఈ చిన్నపాటి జాగ్రత్తతోటే పట్టాదారులకు పూర్తి రక్షణ గ్యారంటీ అవుతుందని చెప్పలేం. ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేటు ఆధిపత్యం ఉంటే దాని ప్రతికూల పర్యవసానాలు ఏవిధంగా ఉంటాయో చెప్పే ఉదాహరణలు చాలానే ఉన్నాయి. యాక్సిడెంట్, అగ్ని ప్రమాదం, అనారోగ్యం, దొంగతనం వంటి అవాంఛనీయ సంఘటనల వలన కలిగే నష్టాన్ని భర్తీ చేయడానికి గాని, లేదా తన మరణం వలన కలిగే నష్టాన్ని తనపై ఆధారపడిన వారికి భర్తీ చేయడానికి గాని వినియోగదారుడు బీమా కంపెనీకి కొంత సొమ్ము చెల్లిస్తాడు. ఆ విధంగా ఒప్పందం మేరకు బీమా సొమ్మును కంపెనీ చెల్లించగలుగుతుందా అన్నది వినియోగదారుడికి తెలియాలంటే ఆ కంపెనీ నడిపే లావాదేవీల గురించి పూర్తి సమాచారం ముందుగానే ఉండాలన్నది సిద్ధాంతం. వినియోగదారులు చెల్లించే సొమ్మును ఇన్సూరెన్స్ కంపెనీ ఎక్కడెక్కడ ఏ విధంగా పెట్టుబడులు పెడుతుంది అన్న సమాచారం ఉంటే వినియోగదారుడు సరైన నిర్ధారణకు రాగలుగుతాడు. అటువంటి సమాచారం సక్రమంగా లేకపోయినా, లేక, పూర్తి సమాచారం లేకపోయినా వినియోగ దారుడి బీమా సొమ్ము యొక్క భద్రత ప్రమాదంలో ఉన్నట్టే.ఎక్కువ సంఖ్యలో ప్రైవేటు కంపెనీలు పోటీలో ఉంటే ఈ ప్రమాదం అనేక రెట్లు పెరుగుతుంది. మార్కెట్‌లో ఎక్కువ వాటా వ్యాపారాన్ని చేజిక్కించుకోవడానికి తక్కిన కంపెనీల కంటే తక్కువ సొమ్ముకే బీమా పాలసీలను అమ్మడం జరుగుతుంది. పట్టాదారుల పూర్తి సమాచారం తెలుసుకోకుండానే పాలసీలను జారీ చేసి కంపెనీ నష్టాలపాలు కావచ్చు. ఎక్కువ రాబడి వస్తుందన్న ఆశతో ఎక్కువ రిస్క్ ఉండే వ్యాపారాల్లో కంపెనీ పెట్టుబడులు పెట్టి నష్టపోవచ్చు. అమెరికా వంటి దేశాల్లో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. అక్కడ ఎక్కువ కంపెనీలు దివాలా తీశాయి. 1990 దశకంలోనే అమెరికన్ పార్లమెంటరీ కమిటీ "హామీలను నిలుపుకోవడంలో వైఫల్యం" అన్న పేరుతో ఒక అధ్యయన నివేదిక విడుదల చేసింది. అందులో "వేగంగా వ్యాపారాన్ని పెంచాలన్న యావ, దళారులపై అతిగా ఆధారపడడం, రీ ఇన్సూరెన్స్ ఏర్పాట్లు సంక్లిష్టంగా ఉండడం, రిజర్వు నిధి సమస్యలు, బాధ్యతా రహితంగా నిర్వహణ, చేతకానితనం, అవినీతికర కార్యకలాపాలు, దురాశ, స్వంత ప్రయోజనాలు చూసుకోవడం" ఇన్సూరెన్స్ కంపెనీలు దివాలా తీయడానికి కారణాలుగా పేర్కొన్నారు. 2008 నాటికి కూడా అవే పరిస్థితులు కొనసాగాయి. మార్కెట్‌లో ప్రపంచం లోనే అతి పెద్ద కంపెనీ అమెరికన్ ఇంటర్నేషనల్ గ్రూప్. అయినా తన వ్యాపారంలో చాలా బాధ్యతా రహితంగా వ్యవహరించింది. ఎక్కువ రిస్క్ ఉండే లావాదేవీలను విచ్చలవిడిగా చేపట్టింది. నిబంధనలను డొంకతిరుగుడు పద్ధతుల్లో ఉల్లంఘించింది. ఆ కంపెనీ పెట్టిన పెట్టుబడులపై ఆశించిన ఫలితాలు రాకపోవడంతో పట్టాదారుల సొమ్ము ఆవిరైపోయింది. అంత పెద్ద కంపెనీ కూడా దివాలా ఎత్తింది. దానిని బెయిల్ అవుట్ చేయడానికి ప్రభుత్వం 18,000 కోట్ల డాలర్ల (రూ.13 లక్షల 56 వేల కోట్లు) 'ప్యాకేజి' ప్రకటించింది!దీనిని బట్టి విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలనగానే సమర్థవంతమైన యాజమాన్యం ఉంటుందని అనుకోలేమని స్పష్టం అవుతోంది. ఆ కంపెనీలు నమ్మకమైన చోట్ల తమ పెట్టుబడులు పెట్టాలి (అంటే బహుళజాతి సంస్థలు అని అర్థం చేసుకోవాలి). ఆ పెట్టుబడులకు అత్యధిక లాభాలు రావాలి (అంటే మౌలిక వసతుల రంగంలో పెట్టుబడులు పెట్టరు). ఆ లాభాలు కూడా స్వల్పకాల వ్యవధి లోనే రావాలి (అంటే దీర్ఘకాలం పట్టే ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టరు). అంటే విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీల చేతుల్లోకి మన బీమా వ్యాపారం పోతే ఆర్థిక రంగంలో అనవసరమైన, అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుందే తప్ప దేశానికి పనికొచ్చే విధంగా పెట్టుబడులను సమీకరించుకోవడం సాధ్యం కాదని బోధపడుతోంది.ప్రైవేటు చేతుల్లో ఇన్సూరెన్స్ వ్యాపారం చాలా రిస్క్‌తో కూడుకున్నదే కాక, దానివలన ప్రభుత్వం ఆ ఇన్సూరెన్స్ వ్యాపారం ద్వారా సమీకరించే సొమ్మును సామాజిక ప్రయోజనాల కోసం వెచ్చించే శక్తిని కోల్పోతుంది. అదే ఎల్ఐసి ని చూడండి. పెట్టుబడులు పెట్టడానికి వీలుగా ప్రభుత్వానికి అందుబాటులో పెద్ద మొత్తాల్లో సొమ్మును అందుబాటులో ఉంచింది. ఇక దివాలా ఎత్తడం సంగతి. ఏ ఇన్సూరెన్స్ కంపెనీ అయినా దివాలా తీయడమే ప్రస్తుత ధోరణి అయితే, అలా దివాలా తీసే కంపెనీలకు ప్రభుత్వాలు బెయిల్ అవుట్ ఇవ్వడమూ ప్రస్తుతం ఒక ధోరణిగానే ఉంది కదా. ఏదేమైనా ప్రజల బీమా సొమ్ముకు అంతిమంగా ప్రభుత్వం పూచీ పడాలన్న వాదనతో వత్తిడి తెచ్చి దివాలా తీసిన ప్రైవేటు బీమా కంపెనీలకు బెయిల్ అవుట్ ఇచ్చేలా చేస్తున్నారు. అటువంటప్పుడు పబ్లిక్ యాజమాన్యం కింద ఆ ఇన్సూరెన్స్ కంపెనీలు నడవడమే ప్రభుత్వానికి మేలు కదా? బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులను అనుమతించడం, బీమా వ్యాపారాన్ని ప్రైవేటీకరించడం, ఏ విధంగా చూసినా పూర్తిగా అర్థరహితం.

# రీజినల్ రింగ్ రోడ్ ను మన్నెగూడ వరకు విస్తరించండి

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 ( ప్రజా పాలన ) : 750 కోట్ల నిధులతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం సంతోషించదగిన విషయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ ప్రశంసించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రింగ్ రోడ్ సమస్యను సభాపతి పద్మారావు గౌడ్ ద్వారా ఆర్ అండ్ బి మినిస్టర్ వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వికారాబాద్ కు చాలా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రీజనల్ రింగ్ రోడ్డు చేవెళ్ల మన్నెగూడ మధ్యలో వస్తుందని ప్రతిపాదనలు ఉండిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం చేవెళ్ల కంటే ముందే రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని వివరించారు. మన్నెగూడ వరకు రింగ్ రోడ్డు ను పొడిగిస్తే వికారాబాద్, తాండూర్, పరిగి ప్రజలకు వేలు చేకూర్చిన వారవుతారని పేర్కొన్నారు.

కెసిఆర్ కిట్ ఒక అద్భుత పథకం :

మాతా శిశు మరణాల రేటు తగ్గించుటకు కేసిఆర్ కిట్ ను ప్రవేశపెట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో కెసిఆర్ కిట్ సమస్యల గురించి సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. కెసిఆర్ కిట్ పథకం వలన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని గుర్తుచేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 37,472 ప్రసవాలు జరుగగా 27,434 మందికి కెసిఆర్ కిట్లు అందగా ఇంకా 10,038 మందికి కెసిఆర్ కిట్లు అందవలసి ఉన్నదని గుర్తు చేశారు. కెసిఆర్ కిట్ కు డబ్బులు నాలుగు దఫాలుగా వస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తుచేశారు. గర్భధారణ నమోదు ప్రక్రియలో ఏమాత్రం అలసత్వము జరిగినా లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఆలస్యంగా బ్యాంకు ఖాతాలో పడడం లేదా శాశ్వతంగా బ్యాంకు ఖాతాలో జమ కాకపోవడం జరుగుతుందని అన్నారు. కెసిఆర్ కిట్ పథకం వర్తించేందుకు 84 రోజులు గడువు విధించడంతో గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 84 రోజులు, పన్నెండు వారాలను వైద్య పరిభాషలో ఫస్ట్ ట్రైమినిస్టర్ గా వరిగణింవబడుతుందని పేర్కొన్నారు. మహిళలకు రుతుక్రమం నక్రమంగా జరగకపోవడంతో గర్భధారణ విషయంలో ఆలస్యంగా తెలుస్తుందని వివరించారు. అందువలన పన్నెండు వారాల నుండి 14 వారాలు, 98 రోజులు లేదా రౌండ్ ఫిగర్ 100 రోజుల వరకు పొడిగించాలని సూచించారు. కెసిఆర్ కిట్ పథకం ద్వారా వేసే డబ్బులు బాలింతల అకౌంట్లో వేయడం వలన ఉపయోగం ఉంటుందని అన్నారు. అకౌంట్లో మినిమం బ్యాలెన్స్ కు బదులుగా జీరో బ్యాలెన్స్ ఉంటే లబ్దిదారులు నష్టపోరని తెలిపారు.

బాలామృతం :

బాలామృతాన్ని ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు అందజేయడం అభినందనీయమని ప్రశంసించారు. పాలు గుడ్లు తీసుకుపోయినంత శ్రద్ధగా బాలామృతాన్ని తీసుకొని పోవడం లేదని తెలిపారు. బాలామృతం రుచిలో ఫ్లేవర్ లో ఒక రకమైనటువంటి వాసన రావడంతో తీసుకొని పోవడం లేదని చెబుతున్నారని గుర్తు చేశారు.

అమ్మ ఒడికి రవాణా సౌకర్యాన్ని పెంచాలి :

వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని యాభై పడకల ఆసుపత్రిగా పెంచడం అభినందనీయమని అన్నారు. ఆస్పత్రిని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి నేను ( వికారాబాద్ ఎమ్మెల్యే ) పరిశీలించడం జరిగిందని వివరించారు. ఆసుపత్రిలో ఇంకా 5 నుండి 10 శాతం పనులు మిగిలి ఉన్నందున ఆ పనులు పూర్తి కావడానికి 70 నుంచి 80 లక్షల నిధుల ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు.

## దానవాయిగూడెంలో ఉచిత హెల్త్ క్యాంపు



పాలేరు( ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 23 :ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం. 49వ డివిజన్ దానవాయిగూడెం లో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించి అనేకమందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ కనకదుర్గ, ఏఎన్ఎం నాగమణి, డివిజన్ నాయకులు బట్టపోతుల సతీష్, గంగి సర్ప కొండలు, మల్లయ్య, సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని మల్లెవల్లి, వహిల్వాన్ పురం, నాతాళ్లగూడెం గ్రామాలలో మండల ప్రజాపరిషత్ 15 వ వార్షిక నిధుల నుండి మంజూరైన నిధులతో నిర్మించనున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక ఎంపిపి నూతి రమేష్ రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొల్ల లలితా శ్రీనివాస్,ఉలిపే మల్లేశం,ఎంపిటిసిలు తుమ్మల వెంకట్ రెడ్డి,చేగురి భారతమ్మ గోపాల్,మోటే నర్సింహ,మాజీ ఎంపిటిసి ఉద్ధగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కూనపురి చంద్రయ్యకు ఘన నివాళి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం కీర్తిశేషులు కునపురి సాంబశివుడు, రాములు తండ్రి కునపురి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం వారి కుటుంబ సభ్యులను భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పరామర్శించి చంద్రయ్య మృతదేహానికి పులమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం,దేగల పాండు,మొగుళ్ల శ్రీనివాస్,కునపురి శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో మరో ఇద్దరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండలంలో మరో ఇద్దరికీ కరోనా పాజిటివ్ నిర్దారణ అయినట్లు స్థానిక వైద్యాధికారి సుమన్ కళ్యాణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ లో 247 మందికి ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో ఇద్దరికీ కరోనా పాజిటివ్ నిర్దారణ అయినట్లు వారిని హెూమ్ క్వారెంటైన్ చేసి వారికి కరోనా పట్ల తీసుకోవలిసిన జాగ్రత్తలపై తగు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాము ఏపీఎం కృష్ణయ్య ల్యాబ్ టెక్నీషియన్ అరవింద్,హరిబాబు డిఈఓ వినోద్ ఏఎన్ఎంలు శోభారాణి,సంధ్య మేల్ వర్కర్ జే సత్తయ్య,ఆశా వర్కర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మీపురంలో పల్లెప్రగతి గ్రామ వికాసం



గొల్లపల్లి, మార్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి ):గొల్లపల్లి మండలం లాక్ష్మీపురం గ్రామంలో పల్లెప్రగతి గ్రామావికాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామసర్పంచ్ దావు మల్లక్క అధ్యక్షతన ఉదయం గ్రామపంచాయతీ ఆవరణలో లో గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅధితిగా విచ్చేసిన ఎంపీపీ నక్క శంకర్ మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం సమన్వయం తో పరస్పర సహకారంతో అభివృద్ధిసాధ్యం అవుతుంది అని అభిప్రాయపడ్డారు. ఆనంతరం పల్లె ప్రగతి కమిటీసభ్యలు మరియు సంబంధింత అధికారులతో ప్రభుత్వ మౌలిక వసతులు నిర్మాణాలు వాడవాడలా తిరిగి సమస్యలు గుర్తించి ప్రజలతో పరిస్కారంచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జలందర్ తెరాస మండల అధ్యక్షులు రమేశ్ పార్టీ కార్యదర్శి మారంపల్లి బాబు వైస్ ఎంపీపీ సత్యం ఏఎం సి ఛైర్మెన్ లింగారెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్ ఎంపీడీఓ జనార్ధన్ ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి మాజీ ఎఎస్ ఎంసి చేర్మెన్ నాగభూషణం సమస్త మండల గ్రామ నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పునర్జన్మ ఇచ్చిన ఆశ్రమం..మాతృదేవోభవ






బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : మతిస్థిమితం కోల్పోయిన యువకుడిని మాతృదేవోభవ ఆశ్రమం ఆధ్వర్యంలో చేరదీసి పునర్జన్మ ను కల్పించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ నాదర్గుల్ గ్రామం లో అనాధ ఆశ్రమ మాతృదేవోభవ వ్యవస్థాపకులు మాట్లాడుతూ....... మతిస్థిమితం కోల్పోయి హైదరాబాద్,బి.ఎన్ రెడ్డి నగర్ పరిసరప్రాంతంలో రోడ్డుపై మాసిన బట్టలతో చెత్తకుండీలో పడవేసిన వ్యర్థాలను తింటూ తిరుగుతున్నటువంటి వ్యక్తిని పేరు మనోజ్, వయస్సు దాదాపు 28 సం,,లు స్థానికులు సమాచారం అందించడంతో మాతృదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి,ఆశ్రమ సిబ్బందితో కలిసి అతనిని చేరదీసి ఆ యువకుడికి పెరిగిన జుట్టు,గడ్డం తొలగించి స్నానం చేయించి నూతన వస్త్రాలను అదేవిధంగా పౌష్టికాహారం, వైద్యన్ని అందించి మాములు స్థితికి చేశారు. త్వరలోనే అతని కుటుంబ సభ్యుల వివరాలను కనుగొని వారి చెంతకు చేర్చుతామని అన్నారు.

## పోషణ పక్వాడా - పోషణ పక్షం కార్యక్రమం

## నిర్వహించిన: అంగన్వాడి టీచర్ వడ్లమూడి నాగమణి



పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 22 :ఖమ్మం జిల్లా:- నేలకొండపల్లి మండలం మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గురుకుల పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లిఅంగన్వాడి టీచర్ వి.నాగమణి మాట్లాడుతూలి పోషణ, పెరటి తోటలు గురించి, మరియు పోషణ లోపం, ఆహార వైవిద్యత, తల్లిపాల ప్రాముఖ్యత అనుబంధ పోషకాహారం, పారిశుధ్యం పరిశుభ్రత పద్ధతులు, సమతుల్య ఆహారం గురించి వివరించడం జరిగింది. విద్యార్థులకు హ్యాండ్ వాష్, పోషణ పక్షం, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారు లిమొదటి బహుమతిలి: బి. మానస, లిరెండో బహుమతిలి: యం.యమునా, లిమూడవ బహుమతి: ఇందుశ్రీ గెలుపొందడం జరిగింది. అనంతరం లిగురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఈవూరి ప్రమీల, టీచర్ వుసికల శైలజ, హెల్త్ మేడం. బి. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షంలో భాగంగా పౌష్టికాహారం అవగాహన కార్యాక్రమం



గొల్లపల్లి, మార్చి23 (ప్రజపాలన ప్రతినిధి ): ఈ రోజతిరుమలపురం(పీడీ) గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా పోషణ పక్షములో భాగంగా బాలింతలు ఎదిగే పిల్లలకు యుక్తవయస్సు వారికి న్యూట్రి గార్డెన్ నిర్వహించడం జరిగింది మనకు ఉన్న ఇంటి ఆవరణలో పెరటి చెట్లు పాలకూర,తోట కూర గోంగూర బచ్చలి ఆకు గంగవాయిలి చుక్క కూర తాజా కూరగయలతో ఆడ మగ తేడా లేకుండా ఐరన్ తోకూడిన ఆకుకూరలు కూరగాయల, పోషకాహారాలు గలవి తినాలని ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పిచారు.పలు కార్యక్రమాలుచేతులు శుభ్రంచేయుట,తగు జాగ్రత్తలు తీసుకుంటూ మాస్కు ధరించాలి భౌతిక దూరం పాటించాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచరు లాల్బీ హరిత ఆశవర్కర్ వసంత మంగ బాలింతలు గర్భిణీలు కిషోర బాలికలు పిల్లలు తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజ శ్రీనివాస్



మల్లాపూర్, మార్చి 23 ( ప్రజాపాలన ప్రతినిధి ) : మల్లాపూర్ మండలం కుస్థాపూర్, రత్నపూర్ గ్రామాలలో పల్లెప్రగతిలో భాగంగా చేపట్టిన ఉపాధిహామీ పథకం, నర్సరీ, స్మశాన వాటిక, వర్మి కంపోస్టు షెడ్, పల్లెప్రకృతి వనం వంటి పనులను మంగళవారం ఎంపీడీవో రాజశ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనులను నిర్వహిస్తున్న అధికారులను, కూలీలను పనుల గురించి వివరంగా అడిగి తెలుసుకొని, హరితహారం కార్యక్రమానికి సిద్ధం చేసే మొక్కల సంరక్షణ బాధ్యతగా చేపట్టాలని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఎపీవో సతీష్, గ్రామ సర్పంచులు సరికెల లక్ష్మీ – మహిపాల్, మేడి అనూష – వినోద్ కుమార్, ఎంపీటీసీ దేవా ముత్తమ్మ – మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు నరేష్, భారతి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోదరణ సంప్రోక్షణ ఉత్సవం...



బీరుపూర్, మర్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలం మంగేల గ్రామంలోని అతి పురాతన చరిత్ర కలిగిన దేవాలయం శీతిలవస్థ అయిన సంగతి తెలిసిందే. గ్రామ సర్పంచ్ సుంచు శారదనరేందర్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు గ్రామ ప్రజలు దేవాలయంపై దృష్టిపెట్టి చందాలు పోగుచేసి పూర్వవైభోగం తీసుకురావలనే సంకల్పంతో మంగళవారం రోజున రామలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోదరణ సంప్రోక్షణ ఉత్సవాన్నీ పురోహిత పండితులు వేదం మంత్రాల సాక్షిగా ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కొబ్బరికాయలు పూలు పండ్లు పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 7 గంటలకు శివపార్వతుల విగ్రహాల శోభయాత్ర 8:30 గం: నిలకు గోదావరి మాతకు వాయనం సమర్పించడం 9:30 గం: నిలకు వేద బ్రహ్మణులచే పురాతన దేవాలయంకు గోదావరి జలంచే సంప్రోక్షణ 11:45 గం ని: లకు శివపార్వతుల కళ్యాణము ఘనంగా నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పాత పద్మారమేష్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

సారంగాపూర్, మర్చి 23 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఏలేటి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ రుణాలు ఎరువుల వాడకం అధిక సంకేలో ఖాతాలు తెరవడం బ్యాంకును అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటిసి మేడిపల్లి మనోహర్ రెడ్డి స్థానిక సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి ఎంపీటీసీ మనాల లక్ష్మీ ప్రసన్నమాల సీఈవో ఇస్మాయిల్ డైరెక్టర్లు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.





## ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులను సన్మానించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

మేడిపల్లి, మార్చి23 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకట్ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డిని మరియు కమిటీ సభ్యులను చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వార్డు కార్యాలయంలో ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల తిరుపతి రెడ్డి , ఉపాధ్యక్షులు ఏవి. శ్రీధర్ రావు, కోశాధికారి ఆర్ యాదగిరి గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి రాజు, సలహాదారులు కొలనుపాక చంద్రమౌళి, దుపాటి సురేశ్, పల్లా మహేందర్ రెడ్డి, మరియు జర్నలిస్టు కిషోర్ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్‌యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**నేడు భారత విప్లవ యువ వీరకిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 90వ వర్ధంతి**



మధిర మార్చి 23 ప్రజా పాలన ప్రతినిధి : భారత్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి విరోచితంగా పోరాడిన యోధులు లిభగత్ సింగ్, సుఖ్ దేవ్ , రాజ్ గురులి వీరిని 1931 మార్చి 23 న నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది. ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని రగిలించిన స్వతంత్ర సంగ్రామాన్ని విజయపంథా వైపు నడిపిన అమరవీరులకు %ాఖీ×% మధిర బోడెపూడి భవన్ ఆధ్వర్యం లో పూలమాలవేసి %ాఖీ×% ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వడ్రాణపు మధు అన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:- మన దేశాన్ని, రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల దాడుల నుండి పరిరక్షించుకుని సమైక్య ఆధునిక భారతాన్ని నిర్మించుకోవడానికి మనమంతా కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా ప్రతిన పూనుదాం...ఆధునిక, సమైక్య భారతదేశాన్ని నిర్మించుకునే కృషికి బీజం వేసినవాడు భగత్‌సింగ్. ఆర్థిక దాడులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలను, లౌకిక ప్రజాతంత్ర పునాదులను పరిరక్షించుకునే పోరాటాలను మిళితం చేయాలి. ఈ పోరాటాలు ప్రజల రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించే దిశగా కూడా సాగాలి. అందుకోసం ప్రజల సమైక్యతను, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని పిలునిచ్చారు... ఈ కార్యక్రమంలో గణేశ్, పేరు స్వామి, రాజేష్, వెంకట, సాయి, సూర్య, లిఖిత, తదితరులు పాల్గొన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


# ప్రవాసి భారతీయుల బీమా సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ గల్ఫ్ కార్మికుల రాష్ట్ర అదికార ప్రతినిది రాజు గౌడ్ ఎరుకల**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి23,ప్రజాపాలన : ప్రవాసి భారతీయుల బీమా సద్విని యోగం చేసుకోవాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల రాష్ట్రా అదికార ప్రతినిది రాజు గౌడ్ ఎరుకల పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం సోషల్ మీడియా ద్వారా ప్రజాపాలన తో అన అభిప్రాయం పంచుకున్నారు. ఈ సందర్భంగాతెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్ ప్రవేశ పెట్టకపోవాడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. 2017 ప్రవాసి భారతీయ బీమా యోజన (పిబిబివై) తప్పనిసరి భీమా పథకం వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ఇసిఆర్ దేశాలకు విదేశీ ఉపాధి కోసం వెళ్లే ఎమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్ (ఇసిఆర్) కేటగిరీ పరిధిలోకి వచ్చే భారతీయ వలస కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడం జరిగుతుందని తెలిపారు. 2003 లో ప్రారంభించిన ఈ పథకం 2006, 2008 , 2017 సంవత్సరాల్లో వలన కార్మికుల కవరేజీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో సవరించబడిందని అన్నారు.

**పిబిబివై, 2017 పాలసీ ప్రయోజనాలు**

ఈ పథకం యొక్క పాలసీ రెండు సంవత్సరాలకు రూ. 275 లు. మూడు సవత్సరాలకు రూ. 375 చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకం ఇప్పుడు వలస కార్మికులకు చాలా ప్రయోజనకరంగా ఉంది.అదేవిధంగా దావాల యొక్క వేగవంతమైన పరిష్కారాన్ని నిర్ధారించడం లక్ష్యంగా ఉంది అని తెలిపారు. అంతేకాకుండా ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించినప్పుడు విదేశాలలో ఉద్యోగం చేస్తున్నప్పుడు, యజమాని యొక్క మార్పు / బీమా చేసిన వ్యక్తి యొక్క స్థానంతో సంబంధం లేకుండా, బీమా చేసిన వ్యక్తికి రూ .10.00 లక్షలు చెల్లించిస్తుంది. గాయాలు, అనారోగ్యం, అనారోగ్యం , వ్యాధులతో సహా మెడికల్ ఇన్సూరెన్స్ కవర్ రూ .1,00,000 / - వరకు లభిస్తుంది.(ఆసుపత్రిలో చేరినవారికి రూ .50,000 వరకు). వైద్యపరంగా అనర్హమైన , ముందస్తుగా ఉపాధిని రద్దు చేసి ఉపాధి కోల్పోయిన వారికి స్వదేశానికి తిరిగి పంపే కవర్ కల్పిస్తుంది. భారతదేశంలోని సమీప అంతర్జాతీయ విమానాశ్రయానికి వాస్తవ వన్-వే ఎకానమీ క్లాస్ విమాన ఛార్జీలు వర్తిస్తాయి. అంతే కాకుండ ఫ్యామిలీ హాస్పిటలైజేషన్ రూ. 50,000 / - జీవిత భాగస్వామి మరియు మొదటి ఇద్దరు పిల్లలకు 21 సంవత్సరాల వయస్సు వరకు వర్తిస్తుంది. అంతేకాకుండా ప్రసూతి ఖర్చులు మహిళా వలసదారులకు రూ. 50,000 / , వలసదారు యొక్క ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యం విషయంలో రిటర్న్ ఎకానమీ క్లాస్ విమాన ఛార్జీలను సమీప అంతర్జాతీయ విమానాశ్రయానికి ఒక అటెండర్‌కు తిరిగి చెల్లిస్తాయి. వలసదారు యొక్క విదేశీ ఉపాధికి సంబంధించిన వ్యాజ్యంపై చట్టపరమైన ఖర్చులు రూ. 45,000 / -.ఈయొక్క పాలసీని గల్ఫ్ కార్మికులకూ పిబిబియం పాలసీ చాలా ఉపయోగ కమైనది అనీ పేర్కొన్నారు.

# బండికి కేంద్ర మంత్రి పదవి...?



కరీంనగర్, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విషయంలో కొంతమంది నేతలు ఇప్పుడు కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నారు అనే వార్తలు వినపడుతున్నాయి. అయితే బండి సంజయ్ కొంతమందిని కలుపుకొని వెళ్లే విషయంలో వివాదాస్పదంగా ఉంటున్నారు అంటూ బీజేపీ నేతలు బహిరంగంగానే కొన్నిచోట్ల వ్యాఖ్యలు చేశారని మధ్యకాలంలో వార్తలు వచ్చాయి.ఐతే కిషన్ రెడ్డిని కలుపుకుని వెళ్లే విషయంలో బండి సంజయ్ ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు బండి సంజయ్ విషయంలో బీజేపీ ఒక కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనబడుతున్నాయి. ఆయనకు కేంద్ర మంత్రిగా బాధ్యతలు ఇచ్చి కిషన్ రెడ్డిని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు చేసే అవకాశం ఉంది అంటూ కొంతమంది వ్యాఖ్యలు చేస్తున్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా విఫలమయ్యారని? కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న సరే తెలంగాణ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఆయన ఇబ్బంది పెట్టలేకపోతున్నారు అనే విమర్శలు వచ్చాయి.విమర్శలు చేసే విషయంలో కూడా ప్రజల్లోకి వెళ్లే విధంగా విమర్శలు చేయలేకపోతున్నారని బిజెపి నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే బండి సంజయ్ అన్న కేంద్ర మంత్రిని చేయడం ద్వారా రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చు అనే భావనలో బీజేపీ అధిష్టానం ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి ఇబ్బంది పడకుండా ఆయనకు రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉండవచ్చని తెలుస్తోంది. ఈ విషయంలో ఉగాది లోపు నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

# గచ్చిబౌలి డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కరించండి

**- గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం కోరుతూ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ రవి కిరణ్ తో చర్చించారు. కేశవ్ నగర్ వద్ద ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న స్థానికులకు అధికారులు విద్యుత్ సేవలు నిలిపివేయడంతో, గత మూడురోజులుగా అంధకారంలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కేశవ్ నగర్ ప్రాంత ప్రజలకు విద్యుత్ సేవలు పునరుద్ధరించాలని కోరారు. అలాగే గౌలిదొడ్డి పంథాలో వార్డ్ కార్యాలయం నిర్మిచాలని, స్కైప్ప్ లేక్వ్యూ అపార్ట్మెంట్ వద్ద మురుగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

## విద్యుత్ ఫేస్ టు లైన్ నుండి త్రీ ఫేస్ లైన్ కు మార్చాలని ఏ.ఈ కి వినతి

బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన : శ్రీ రామ్ కాలనీ, రాజ్య లక్ష్మి నగర్ కాలనీ లో విద్యుత్ టు ఫేస్ లైన్ నుండి త్రీఫేస్ లైన్ కు (25%ఎజ్ శీ 63ఎజ శీతీ 100ఎజ%) విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కార్పొరేషన్ కార్పొరేటర్ విద్యుత్ యంజాల ఏ. ఈ ఎం.డి తాజుద్దీన్ కు వినతి అందజేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27 వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఆ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి శ్రీ రామ్ నగర్ కాలనీ, రాజ్యలక్ష్మి నగర్ కాలనీ ప్రజలు వేసవి కాలం మొదలైన సందర్భంగా కరెంటుతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ స్పందించి మాట్లాడుతూ..... విద్యుత్ పేస్ టు లైను గతంలో ఉండేది. (25కేవీ ట్రాన్స్ఫారం ) కరెంటు లోడు పెరిగి ఈ సమస్య అధికమవుతుందని, కావున టు ఫేస్ లైవ్ మారించి, త్రి ఫేస్ లైన్స్ కలప గలరని ఆశిస్తున్నా ప్రజలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ తుర్కాయంజల్ ఏ. ఈ ఎం డి తాజుద్దీన్ కు చెప్పారు. అదేవిధంగా 25 కె.వి ట్రాన్స్ ఫార్మర్ దాని స్థానంలో 63 కె.వి లేదా 100 కె.వి ట్రా న్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. వెంబడే స్పందించిన ఏ ఈ తాజుద్దీన్ తొందరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.



## ఈ నెల 29 న ఎన్టీ.రామారావు విగ్రహ ఆవిష్కరణ



పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 23 :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముట పురం గ్రామంలో కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహ ఆవిష్కరణ 29 మార్చి 2021 సోమవారం ఉదయం 11 గం. కు నందమూరి సుహాసిని, గారిచే ఆవిష్కరింప చేయనున్నారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా కొత్తకోట దయాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి తాళ్లూరి జీవన్,డాక్టర్ రామనాథం, సీతా దయాకర్ రెడ్డి, నేలకొండపల్లి తెలుగుదేశం అధ్యక్ష కార్యదర్శులు. ఏ కొండలరావు, ఎన్ మల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు

## పిట్‌మెంట్ పై ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, మర్చి 22 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు 30 శాతం ఫిట్‌మెంట్ తో పాటు పదవి విరమణ వయస్సును 61 కి పెంచటంపై జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డనాటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగ సంఘాలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్నారని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు సైతం సేవాభావంతో ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. నేటి పీఆర్సీ పెంపు ఇతర హామీలతో లక్షలాది ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం వెలుగులు నింపిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.

## ఘనంగా ముగిసిన విజయ కనకదుర్గ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



అమీర్ పేట్ జోన్(ప్రజాపాలన ప్రతినిధి) : కే పి హెచ్ బి కాలనిలోని విజయ కనకదుర్గ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి అని ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కనక దుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిగి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గత మూడు రోజులుగా ఆలయ ప్రధాన అర్చకులు యుగంధర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలు సోమవారంతో ముగిసాయని తెలిపారు. ఈ మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలలో నగరం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తులు కనకదుర్గ అమ్మవారి విగ్రహానికి కాసుల పెరు, వెండి కానుకలు బహుమతి అందజేశారు. ఈ మూడు రోజులలో లక్ష కుంకుమార్చన, శాంతి కళ్యాణం , మహా పూర్ణాహుతి, వంటి కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజున అన్న సమారాదన నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్యాలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామస్వామి , రామారావు, వాసు, విష్ణు, సోమేశ్, సుధాకర్, పద్మశ్రీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు అవగాహన సదస్సు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో మంగళవారం పోషణ పక్వాడ అవగాహన సదస్సులో భాగంగా అంగన్వాడీ-3 టీచర్ పి సువర్ణ,ఏ ఎన్ ఎం జె వినోద ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై,పారిశుధ్యంపై,గర్భిణీలకు,బాలింతలకు,తల్లులకు అవగాహన కల్పించి వారు మాట్లాడుతూ పుష్టికరమైన ఆహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు యం కృష్ణవేణి,జి రమలీల,ఎన్ నీరజ అంగన్వాడీ ఆయా వి వరమ్మ,కిశోరబాలికలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎవ్వరికి పట్టని షర్మిల పార్టీ



హైదరాబాద్, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో రాజన్న రాజ్యం తీసుకువచ్చి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను, లక్ష్యాలను సాధించడానికే పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన వైఎస్ షర్మిల అందుకనుగుణంగా కార్యాచరణ ప్రకటించారు. రాజశేఖరరెడ్డి అభిమానులు, జగన్ అభిమానులు, ఇతర పార్టీలకు చెందిన కొందరు ద్వితీయశ్రేణి నాయకులు లోటస్‌పాండ్‌వైపు పోటెత్తారు. పార్టీ ప్రకటన తర్వాత పదవుల పంపకాల గురించి, నియోజకవర్గాల్లో పోటీచేసే అభ్యర్థుల గురించి కూడా చర్చలు జరిగాయి. ఇదంతా కొద్దిరోజుల క్రితం. తాజా పరిస్థితిని చూస్తే తెలంగాణలోకానీ, ఏపీలోకానీ నేతలెవరూ షర్మిల గురించి మాట్లాడటంలేదు.. పార్టీ ప్రకటన కోసం ఎవరూ ఎదురుచూడటంలేదు. ఎన్నో ఆశలు, ఆశయాలతో తెలంగాణలో పాగా వేద్దామనుకున్న షర్మిలకు ఇప్పుడు ఎటూ పాలుపోని పరిస్థితి.తెలంగాణలో ముఖ్యమంత్రి కావాలని ఆలోచిస్తోన్న షర్మిల ఇప్పుడు ఆ దిశగా ప్రణాళికలు రచించుకుంటున్నారు. ఎవరెవరో వచ్చి కలిసెళుతున్నారుకానీ పేరెన్నికగన్న నేతలుకానీ, నాయకులుకానీ, కనీసం ఒక మాజీ ఎమ్మెల్యే కూడా షర్మిలను ఇంతవరకు కలవలేదు. ఏపీలో జగన్ సీఎం కావాలని నాడు రాష్ట్రమంతా పర్యటించారు. ఇప్పుడు తెలంగాణ కోడలు అని చెప్పి లోటస్ పాండ్ లో వరుస సమావేశాలు పెడుతున్నారు కానీ తెలంగాణలో ఆమె పార్టీకి స్పందన రావడంలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లుగా ఉండి ఎటువంటి పదవులు లేని నేతలు కూడా ఇటువైపు తొంగి చూడటంలేదు. షర్మిల కార్యాలయం నుంచి ఫోన్లు వెళుతున్నా కలుస్తామని చెబుతున్నారేకానీ ఒక్కరు కూడా కలిసిరావడంలేదు.షర్మిలకు తెలంగాణ మీద పూర్తి స్థాయిలో అవగాహన లేకపోలేదనే అనుమానాలు అన్ని పార్టీల నేతల్లో వ్యక్తమవున్నాయి. టీఆర్ ఎస్‌ను షర్మిల పట్టించుకుంటున్నప్పటికీ ఆ పార్టీ అసలు పట్టించుకోవడంలేదు. మొదట్లో హరీష్‌రావు ఒకటి రెండు విమర్శలు చేసి సరిపెట్టారు. తాజాగా మంత్రి అజయ్ కూడా విమర్శించారు. భారతీయ జనతాపార్టీ అసలు పట్టించుకోవడంలేదు. పార్టీ పెడతానని ప్రకటించినప్పుడు రేవంత్‌రెడ్డి షర్మిలను టార్గెట్ చేశారుకానీ తర్వాత కాంగ్రెస్ పార్టీవారెవరూ షర్మిలను సీరియస్‌గా తీసుకోవడంలేదు. పాత కాంగ్రెస్ పార్టీని తీసుకున్నట్లుగా ఉందేకానీ కొత్తపార్టీగా కనపడటంలేదని కాంగ్రెస్‌పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. పాతవారిని తీసుకోవడంవల్ల ఆయా నియోజకవర్గాల్లో వారికున్న బలం పార్టీ బలమవుతుందని ఆలోచించిన షర్మిల తప్పుచేశారేమోననిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. షర్మిల భవిష్యత్తులో ఎలాంటి వ్యూహాలను అమలు చేస్తారో? రాజన్య రాజ్యాన్ని ఎలా స్థాపిస్తారో వేచిచూద్దాం!

# బంగారు బాతుగా మారిన పెట్టుబడుల ఉపసంహరణ

కేంద్ర ప్రభుత్వానికి నిధుల వేటలో 'పెట్టుబడుల ఉపసంహరణ' బంగారు బాతువలె తయారైంది. ఏ ప్రభుత్వానికైనా నిధుల సమీకరణ తప్పనిసరి. కానీ ప్రభుత్వం తన ద్రవ్యలోటును తగ్గించుకునేందుకు ఇలా ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ పోతే భవిష్యత్‌లో కేంద్రానికి దారులు మూసుకుపోతాయి. వ్యాపారాలు నడపడం ప్రభుత్వం పనికాదు.2014లో అమెరికాలో భారత్-అమెరికా బిజినెస్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలివి.అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో 2004లో మొదలైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లాలని ఆనాడు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం భావించింది. తాజాగా 2021-22 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సమయంలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ.1.75 లక్షల కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ టార్గెట్ కంటే ఎక్కువగానే పెట్టుబడులను వెనక్కి తీసుకోగలమని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తంచేస్తోంది.జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ నుంచి ఐపీవోను కూడా తీసుకువస్తున్నట్లు బడ్జెట్‌లోనే ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు బీపీసీఎల్, ఎయిర్ ఇండియా, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కంటైనర్ కార్పొరేషన్, ఐడీబీఐ బ్యాంక్, బీఈఎంఎల్‌లలోనూ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతుందని నిర్మల పేర్కొన్నారు.వచ్చే ఆర్థిక సంవత్సరంలో రెండు ప్రభుత్వ బ్యాంకుల్లో తమ వాటాను కూడా విక్రయించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది.పెట్టుబడుల ఉపసంహరణ అనేది ఈ రోజు మొదలైంది కాకపోయినా ఎన్డీయే ప్రభుత్వాల హయాంలో ప్రైవేటీకరణ అత్యంత వేగంగా జరుగుతున్నది. దీనికి 1999-2004 మధ్యకాలంలో జరిగిన పెట్టుబడుల ఉపసంహరణ మొత్తం రూ.33655.63 కోట్లుగా ఉండటమే ఉదాహరణ. ఇప్పుడు అదే ధోరణి మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. దేశ చరిత్రలో తొలిసారిగా మోదీ ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహరణ కోసం ఒక మంత్రిత్వశాఖనే ఏర్పాటుచేసింది.గత ఎన్డీయే ప్రభుత్వాలు ఫిస్కల్ పాలసీని మెరుగుపరుచుకోవడానికి పెట్టుబడుల ఉపసంహరణ మీదే ఆధారపడ్డాయనేది నిజం. ఈ విషయం 2019లో కాగ్ విడుదల చేసిన నివేదికలోనే స్పష్టమైంది. ప్రభుత్వ మూలధన రాబడుల్లో పెట్టుబడుల ఉపసంహరణ నిధులదే సింహభాగమని కాగ్ తెలిపింది. మోదీ ప్రభుత్వ పనితీరుకు, ప్రైవేటీకరణలో వాళ్లకున్న మోజుకు ఇది నిదర్శనం. మోదీ హయాంలో 2017-19లో ప్రైవేటీకరణ శిఖరాగ్రానికి చేరుకున్నది. చెప్పాలంటే ఇప్పుడు మన దేశం ఆర్థిక సంక్షోభపు కోరల్లో చిక్కుకోవడానికి మోదీ ప్రభుత్వం అనుసరించిన విధానమే కారణం.వాజపేయి, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాలు పది ప్రభుత్వ సంస్థలను మూసివేస్తే, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఆరేండ్ల కాలంలో ఏకంగా 23 ప్రభుత్వ సంస్థల నుంచి పెట్టుబడులను ఉపసంహరించిది. 2014-15లో 21321.04 కోట్లు, 2015-16లో 24348.71 కోట్లు, 2016-17లో 46256.58 కోట్లు, 2017-18లో గరిష్ఠంగా 100,056.91 కోట్లు, 2018-19లో 85063.17 కోట్లు, 2019-20లో 50,298.64 కోట్లు సమకూర్చుకున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 18,223. 22 కోట్ల మేర పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. అంతేకాకుండా ఇంకా 2 లక్షల కోట్లు పెట్టుబడుల ఉపసంహరణకు సిద్ధంగా ఉన్నట్లు మోదీ బాహాటంగా చెప్పడం చూస్తే వారి ప్రభుత్వ మూలధన రాబడికి పెట్టుబడుల ఉపసంహరణే మార్గంగా ఎంచుకున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటిదాకా జరిగిన ప్రైవేటీకరణ లేదా పెట్టుబడుల ఉపసంహరణ తతంగంలో బీజేపీ ప్రభుత్వమే 3 రెట్ల మేర ఎక్కువగా చేసినట్లు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. ఈ ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వాలు వ్యవస్థలపై తమ నియంత్రణను కోల్పోతా యి. యితే, ఎల్ఐసీలో పెట్టుబడుల ఉపసంహరణపై ప్రభుత్వం ప్రకటన చేసిన వెంటనే చాలా వర్గాల నుంచి నిరసన వ్యక్తమైంది. ఇది సరైన చర్యకాదని చాలా మంది వ్యాఖ్యానించారు. ఇదివరకు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచినవారు సైతం ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణపై ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) అనుబంధ సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ కూడా స్పందించింది. "ఆర్థిక లోటును పూడ్చడానికి రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఒక జనరల్ బీమా సంస్థలో వాటాను విక్రయించండి. కావాలంటే ఎల్ఐసీ ఐపీవోను కూడా తీసుకురండి. అంతేకానీ, పెట్టుబడుల ఉపసంహరణ కోసం నీతీఆయోగ్‌ను కంపెనీల జాబితాను సిద్ధం చేయమని అడగడం,వ్యూహాత్మక, రంగాల్లోనూ పెట్టుబడుల ఉపసంహరణకు అనుమతులు ఇవ్వడం సరికాదు. దీని వల్ల ఆత్మ నిర్భర భారత్ లక్ష్యాలపై ప్రభావం పడే అవకాశముంది"అని సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాల్లో నాలుగు ప్రధానంగా కనిపిస్తున్నాయి. వీటిలో మొదటిది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి విక్రయించడం. రెండోది ఆర్థికేతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను సంఘటితం చేయడం. మూడోది కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వాటాలను విక్రయించడం. నాలుగోది ప్రభుత్వ వాటా 51 శాతం కంటే తక్కువ ఉండే సంస్థల్లో వాటాలను క్రమంగా తగ్గించుకోవడం. దేశంలో 300కిపైగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. "వ్యాపారం చేయడం ప్రభుత్వం పనికాదు, అందుకే వీటిని ప్రభుత్వం విక్రయించాలి"అని కొందరు నిపుణులు కూడా అంటున్నారు.మరోవైపు ఈ కంపెనీల సంఖ్యను రెండు డజన్లకు పరిమితం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్తలు కూడా వస్తున్నాయి. అణు ఇంధనం, అంతరిక్షం, రక్షణ, రవాణా, టెలీకమ్యూనికేషన్లు, విద్యుత్, పెట్రోలియం, బొగ్గు, ఇతర ఖనిజాలు, బ్యాంకింగ్, బీమా, ఇతర ఆర్థిక సేవల సంస్థలను వ్యూహాత్మక రంగాలుగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగాలను మినహాయించి మిగతా రంగాల్లోని ప్రభుత్వ సంస్థలను విక్రయించాలని ప్రణాళికలు రచిస్తోంది.గతేడాది కోవిడ్-19 వ్యాప్తి నడుమ ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులు సామాన్యులకు ఎంతో మేలు చేయడంతో, నేడు ఒక ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రభుత్వ సంస్థలే లేకపోతే ఇలాంటి సంక్షోభ సమయంలో పూర్తిగా ప్రైవేటు రంగంపై ఆధారపడగలమా?అప్పుడు బడా కార్పొరేట్లు ఎలా చెప్తే అలా వినాల్సి వస్తుంది. ఇది దేశ ప్రయోజనాలకు భంగ కరం. ఇప్పటికే మన దేశ రాజకీయాలు ఓ మూడు నాలుగు కార్పొరేట్ల చేతుల్లో, వారి కనుసన్నల్లో నడుస్తున్నయనేది నగ్నసత్యం. అలాంటిది ఇప్పు డు మోదీ ప్రభుత్వ విధానాల వల్ల భవిష్యత్తులో ఏం జరగబోతుందో ఊహించడం కష్టం కాదు.

# 3 పార్టీలకు మళ్లీ పరీక్ష

నల్గొండ, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి: నాగార్జునసాగర్ అసెంబ్లీ ఉప ఎన్నికకు షెడ్యూల్ వెలువడటంతో ఇక రాజకీయ పార్టీలన్నీ అటువైపు దారి కట్టనున్నాయి. ఇప్పటికే ఈ ఎన్నిక కోసం ప్రాథమిక కసరత్తు పూర్తి చేసిన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలు ఇకపై కార్యాచరణను ముమ్మరం చేయనున్నాయి. నిన్నటి వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజీగా ఉన్న పార్టీలు షెడ్యూల్ రాకతో సాగర్‌పై దృష్టి కేంద్రీకరించేందుకు సమాయత్తమవుతున్నాయి. నాగార్జున సాగర్ ఉపఎన్నిక రూపంలో రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పక్షాలకు మరో పరీక్ష ఎదురుకానుంది. దుబ్బాక అసెంబ్లీ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన టీఆర్ఎస్ ఈసారి ఎలాగైనా సాగర్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఇప్పటికే కొంత కసరత్తు పూర్తి చేసింది. ఈ నియోజకవర్గంపై సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించగా, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఉపఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించి దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే మండలాల వారీగా ఎమ్మెల్యేలను ఇంచార్జిలుగా నియమించారు. ఇప్పుడు షెడ్యూల్ వెలువడటంతో గ్రామం, వార్డు, పోలింగ్ బూత్ స్థాయిలో టీఆర్ఎస్ ప్రణాళిక అమలు చేయనుంది. అయితే, ఇక్కడ అభ్యర్థి ఎవరన్నది మాత్రం టీఆర్ఎస్ అధిష్టానం ఇంకా తేల్చలేదు. దివంగత శాసనసభ్యుడు నోముల నర్సింహయ్య కుమారుడు భగత్, ఆ పార్టీ నాయకులు తేరా చిన్నపరెడ్డి, ఎం.సి.కోటిరెడ్డిల పేర్లు మొదట్లో వినిపించినా... సర్వేల అనంతరం స్థానికుడైన బీసీ నాయకుడిని బరిలోకి దింపాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఎన్నిక కోసం ఏకంగా టీపీసీసీ అధ్యక్ష ఎంపికనే వాయిదా వేసుకున్న కాంగ్రెస్ పార్టీ కూడా సాగర్‌లో గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నించనుంది. ఇక్కడి నుంచి సీనియర్ నేత కె.జానారెడ్డిని అభ్యర్థిగా మంగళవారం ప్రకటించింది. జానారెడ్డి, ఆయన కుమారుడు రఘువీర్‌లు ఇప్పటికే రెండుసార్లు నియోజకవర్గాన్ని చుట్టివచ్చారు. వీలున్న చోటల్లా తమ నుంచి దూరంగా వెళ్లిన వారిని మళ్లీ అక్కున చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు అనివార్యం కావడంతో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు ఇక నుంచి జానాకు అందుబాటులో ఉండాలని నిర్ణయించుకున్నారు.బీజేపీ కూడా ఈ ఎన్నిక కోసం అన్ని రకాలుగా సిద్ధమవుతోంది.

స్థానిక నాయకుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి సతీమణి నివేదిత అభ్యర్థిత్వంతో పాటు టీడీపీ నుంచి వచ్చిన కడారి అంజయ్య యాదవ్, డాక్టర్ రవికుమార్ పేర్లను కూడా పరిశీలిస్తోంది. అయితే, ఈ ముగ్గురిలో ఒకరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తారా? లేదా అనూహ్యంగా కొత్త అభ్యర్థిని తెరపైకి తెస్తారా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్, కేంద్ర మంత్రి తోమర్‌లు కూడా నియోజకవర్గంలో పర్యటించారు. షెడ్యూల్ వెలువడటంతో ఇక రాష్ట్ర కమలనాథులందరూ సాగర్ బాట పట్టనున్నారు.

27న జనగర్జన

నాగార్జునసాగర్ ఉప ఎన్నికల సమరంలో దూకుడు పెంచాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది. కాంగ్రెస్ పని అయిపోయింది అన్న ప్రచారాలకు తెరపడేలా చేయడానికి.. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు వ్యూహ, ప్రతి వ్యూహాలపై నాగార్జునసాగర్ లోని జానారెడ్డి నివాసంలో పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ జరిగింది. ఉప ఎన్నిక పై జానారెడ్డితో పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా సీఎల్పీ మాజీ నాయకుడు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జానారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 27 న హాలియాలో జనగర్జన బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా చేస్తామన్నారు. ఈ నెల 29 జానారెడ్డి నామినేషన్ వేస్తారని వివరించారు.

# గ్రేటర్ లో 3 లక్షల వాహనాలు తుక్కే

హైదరాబాద్, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి:కాలం చెల్లిన వాహనాలను వదిలించుకోండి.. రాయితీతో కొత్త వాహనాలు పొందండి' ఇది ఆర్టీఏ అధికారుల సూచన. పాత వాహనాల వినియోగాన్ని ఇక ఉపేక్షించేది లేదని కేంద్రం ఇటీవల ప్రకటించిన దరిమిలా ఆర్టీఏ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి కేంద్ర నిబంధనలు అమల్లోకి రానున్న సందర్భంగా అధికారులు వాహనదారులను అలర్ట్ చేస్తున్నారు. గ్రేటర్‌లో కాలం చెల్లిన వాహనాలు సుమారు 3 లక్షల వరకు ఉన్నట్టు తేల్చారు. వాటిని తుక్కుగా మార్చే విధానంపై చర్చిస్తున్నారు. 20 ఏండ్లు దాటిన వ్యక్తిగత వాహనాలు.. 15 ఏండ్లు దాటిన వాణిజ్య వాహనాల సేవలకు స్వస్తి చెప్పేందుకు సమాయత్తమవుతున్నారు. ఆ పాత వాహనాలను తుక్కు చేస్తే? 5 శాతం రాయితీతో కొత్త వాహనం కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించడంపై వాహనదారులు కొంత ఉపశమనంగా భావిస్తున్నారు. అయితే దీనిపై మార్గదర్శకాలు రావాల్సి ఉంది.కొత్త వాహనాల కంటే పాత వాహనాలు 10-12 శాతం అధికంగా కాలుష్యాన్ని వెదజల్లుతాయని నిపుణులు తెలిపారు. డీజిల్, పెట్రోల్ వాహనాల స్థానంలో సీఎన్జీ, ఎల్పీజీతో నడిచే హై బ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 20 ఏండ్లు దాటిన వ్యక్తిగత వాహనాలు.. 15 ఏండ్లు దాటిన వాణిజ్య వాహనాలకు రిజిస్ట్రేషన్ పునరుద్ధరించకూడదని ప్రతిపాదించింది. ఫిట్‌నెస్ టెస్టులో విఫలమై రెన్యువల్‌కు వీలు కానీ వాహనాలను ఎండ్ ఆఫ్ లైఫ్ వెహికల్‌గా ప్రకటిస్తారు. స్క్రాపింగ్ సెంటర్ నిర్ధారించే పాత వాహనం తుక్కు విలువ మేర కొత్త వాహనం ఎక్స్‌షోరూం ధరలో 5 శాతం మినహాయింపు ఇస్తారు.గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో 3లక్షల వాహనాలు 20 ఏండ్లు దాటినవి ఉన్నట్లు రవాణా శాఖ రికార్డులు చెబుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం కోటి 20లక్షల వాహనాలు ఉంటే అందులో సగ భాగం గ్రేటర్ పరిధిలోనే ఉన్నాయి. గ్రేటర్ పరిధిలో మొత్తం వాహనాలు 64 లక్షలు ఉంటే, అందులో 3లక్షలకు పైగా వాహనాలు 20, 15 ఏండ్లు నిండినవిగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.

# రెండు రాష్ట్రాలపై కాంగ్రెస్ ఆశలు



న్యూఢిల్లీ, మార్చి 23, ప్రజాపాలన ప్రతినిధి:వందేళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలతో కుదేలవుతోంది. 2014 నుంచి ఇటు లోక్ సభ, అటు అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ చేదు అనుభవాలను చవిచూస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరుగుతున్న నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలను సవాలుగా తీసుకుంది. వీటిల్లో బెంగాల్, పుదుచ్చేరి, తమిళనాడులపై పార్టీకి ఎలాంటి ఆశలు లేవు. డీఎంకే గెలిస్తే తమిళనాడు సంకీర్ణంలో భాగస్వామి అవుతుంది. ఇక మిగిలింది కేరళ, అసోం. అధికార పార్టీని ఓడించి విపక్షాన్ని గద్దెనెక్కించడం దక్షిణాది రాష్ట్రమైన కేరళలో సంప్రదాయంగా వస్తోంది. దీనిపైనే హస్తం పార్టీ ఆశలు పెంచుకుంది.ఈశాన్య భారతంలోని అసోం ను ఆ పార్టీ సుదీర్ఘ కాలం ఏలింది. 2016లో ఒంటరిగా పోటీ చేసి అధికారాన్ని వదలుకుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాలను కైవశం చేసుకునే దిశగా హస్తం పార్టీ అడుగులు వేస్తోంది. ఆ మేరకు పకడ్బందీ కార్యాచరణను కూడా రూపొందించింది. కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానం నుంచి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇక్కడ గెలుపు ఆయనకు ప్రతిష్టగా మారింది. అందుకే ఇటీవల కాలంలో ఈ రాష్ట్రంలో పర్యటనలు చేశారు. సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ ను ఓడించేందుకు కాంగ్రెస్ కురువద్ధుడు, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ను పరిశీలకుడిగా నియమించింది. ఆయనకు సహాయపడేందుకు కర్ణాటక మాజీ డెప్యూటీ సీఎం జి.పరమేశ్వర్, గోవాకు చెందిన లూయిజిన్హో ఫెలీర్‌లనునియమించింది.పరమేశ్వరన్ దళిత నాయకుడు. ఫెలీరో క్రైస్తవ నాయకుడు. కేరళలో ఈ సామాజిక వర్గం ఎక్కువ. అందువల్లే వీరిని ఎంపిక చేసినట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీరితోపాటు రాష్ట్రానికి చెందిన మాజీ ముఖ్యమంత్రులు ఏకే ఆంటోనీ, ఉమెన్ చాండీ, పీసీసీ చీఫ్ ముళ్లపల్లి రామచంద్రన్, సీఎల్పీనేత రమేష్ చెన్నితల వంటి ఉద్ధండులు ఉండనే ఉన్నారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం 20కి కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ 19 సీట్లు గెలుచుకుని తిరుగులేని విజయాన్ని సాధించింది. ఈ ఊపుతో అసెంబ్లీ ఎన్నికలను దున్నేయాలని హస్తం పార్టీ అంచనా వేసింది. కానీ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చతికిలపడిపోవడంతో ఆశలన్నీ గల్లంతయ్యాయి. దీంతో లోపాలను సరిదిద్దుకుని అధికారం కోసం కలసికట్టుగా ముందుకు సాగుతోంది.ఇక ఈశాన్య భారతంలోని అసోంపైనా హస్తం పార్టీ గట్టి ఆశలే పెట్టుకుంది. 2001 నుంచి 2016 వరకు వరుసగా మూడు దఫాలు పార్టీని విజయపథాన నడిపించిన మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగొయ్ లేకపోవడం పార్టీకి పెద్దలోటు. ఆయన గత ఏడాది నవంబరులో కన్నుమూశారు. అయినప్పటికీ తన శక్తియుక్తులను కూడదీసుకుని పార్టీ ముందుకు సాగుతోంది. ఇందుకోసం ఛత్తీస్ గఢ్ సీఎం భూపేశ్ భగల్ ను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జిగా నియమించింది. ఆయనకు సహాయపడేందుకు ఇద్దరు ముస్లిం నేతలు ముకుల్ వాస్నిక్ (మహారాష్ట్ర), షకీల్ అహ్మద్ (బిహార్) లను నియమించింది. ఛత్తీస్ గఢ్ లో పదిహేనేళ్ల భాజపా పాలనకు చరమగీతం పాడి హస్తం పార్టీని గద్దెనెక్కించడంలో భగేల్ కీలక పాత్ర పోషించారు. అందుకే ఈ కీలక బాధ్యతలను ఆయనకు అప్పగించారు. అస్సాంలో ఛత్తీస్ గఢ్ కు చెందిన దాదాపు పాతిక లక్షలమంది వలస కూలీలు ఉన్నారు. వీరిపై భగేల్ ప్రభావం ఎంతో కొంత ఉంటుంది. బూత్ స్థాయిలో కార్యకర్తలను మోహరించడం, వారికి పార్టీ విధానాలు, సిద్ధాంతాలపై శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలను భగేల్ ఇప్పటికే చేపట్టారు. తేయాకు కార్మికుల జీతాలను పెంచుతామని, బ్రహ్మపుత్ర నదీజలాలను సద్వినియోగ పరిచి వ్యవసాయాన్ని లాభదాయకంగా మారుస్తామని భగేల్ ప్రకటించారు. ముకుల్ వాస్నిక్, షకీల్ అహ్మద్ స్థానిక ముస్లిములను పార్టీ వైపు మొగ్గు చూపేలా చేస్తారని పార్టీ అంచనా వేస్తోంది. అసోంలో ముస్లిం జనాభా గణనీయంగా ఉంది. ఇక సీఏఏ, ఎన్ ఆర్ సీ తోపాటు ఇంధనం, గ్యాస్ ధరల పెరుగుదల వంటి అంశాలు తమకు కలసి వస్తాయని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. ఏ చిన్న విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఇది ఎంత వరకు ఫలితమిస్తుందో తేలాలంటే మే 2వరకు వేచి చడక తప్పదు



# పవన్ ఓ సాంగ్ పాడబోతున్నట్లు వెల్లడించిన థమన్..!



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటించిన కొన్ని సినిమాలలో పాటలు పాడిన సంగతి తెలిసిందే. 'తమ్ముడు' 'ఖుషి' 'గుడుంబా శంకర్' 'జానీ' 'అత్తారింటికి దారేది' 'అజ్ఞాతవాసి' వంటి సినిమాలలో సాంగ్స్ పాడి ఫ్యాన్స్ ని అలరించాడు. ఈ క్రమంలో పవన్ మరోసారి తన గొంతు సవరించుకోడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. పవన్ ప్రస్తుతం వేణు శ్రీరామ్ దర్శకత్వంలో 'వకీల్ సాబ్' సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఏప్రిల్ 9న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ప్రమోషన్స్ భాగంలో పవన్ తన నెక్స్ట్ మూవీలో ఓ పాట పాడబోతున్నట్లు వెల్లడించారు. థమన్ 'వకీల్ సాబ్' తో పాటుగా 'అయ్యప్పనుమ్ కోశీయుమ్' తెలుగు రీమేక్ కి కూడా మ్యూజిక్ అందిస్తున్న సంగతి తెలిసిందే. సాగర్.కె.చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ప్లే - డైలాగ్స్ అందిస్తున్నాడు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగ వంశీ ఈ సినిమాని నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలోనే పవన్ ఓ సాంగ్ ఆలపించబోతున్నట్లు థమన్ వెల్లడించారు. మరి పవన్ పాడబోయే పాట ఎలా ఉంటుందో చూడాలి.

# ఎన్టీఆర్30 హీరోయిన్ ఫిక్స్ అయినట్లే.. ఇదే సాక్ష్యం



ఎన్టీఆర్.. త్రివిక్రమ్ ల మూవీ ప్రకటన వచ్చి ఏడాది దాటింది. గత ఏడాది సంక్రాంతికి త్రివిక్రమ్ దర్శకత్వంలో అల వైకుంఠపురంలో సినిమా వచ్చింది. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే ఎన్టీఆర్30 సినిమాను త్రివిక్రమ్ ప్రకటించాడు. కరోనా కారణంగా ఆర్ఆర్ఆర్ ఆలస్యం అవుతున్న కారణంగా ఎన్టీఆర్30 ఆలస్యం అయ్యింది. ఎట్టకేలకు సినిమాను పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే నెలలో ఈ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉందంటున్నారు. ఏడాది కాలంగా ఈ సినిమా హీరోయిన్ గురించి చర్చ జరుగుతోంది. ఎట్టకేలకు ఈ సినిమా హీరోయిన్ ను రష్మిక మందన్నా ఎంపిక అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. రెండు రోజుల క్రితం చిత్ర నిర్మాణ ఆఫీస్ లో త్రివిక్రమ్ ను రష్మిక మందన్నా కలిసిందట. ఆ సమయంలో రష్మికకు కథను వినిపించాడనే వార్తలు వస్తున్నాయి. అధికారికంగా ఎలాంటి విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు. కాని ఎన్టీఆర్ కు జోడీగా రష్మిక కన్ఫర్మ్ అయ్యిందని అంటున్నారు. రష్మిక కు త్రివిక్రమ్ కథ వినిపించడంతో పాటు ఆమె ఫొటో షూట్ కూడా చేయించారనే వార్తలు వస్తున్నాయి. అందుకే ఎన్టీఆర్ 30 మూవీలో రష్మిక కన్ఫర్మ్ అయ్యిందని అంటున్నారు. వచ్చే నెలలో సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. కనుక ఆ సమయంలో హీరోయిన్ విషయమై అధికారికంగా క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# 'మెగాఫ్యాన్స్' రాంచరణ్ డబుల్ ట్రీట్..!



సినిమాలపరంగా ఫేవరేట్ హీరోల బర్త్ డే వేడుకలను ఫ్యాన్స్ ఏ రేంజిలో సెలెబ్రేట్ చేస్తారో తెలిసిందే. ఎన్నాళ్ళుగానో అభిమానులు ఆనందంగా వేడుకలు జరపడం చూస్తూనే ఉన్నాం. తాజాగా మెగాపవర్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజును ఘనంగా సెలెబ్రేట్ చేసేందుకు రాంచరణ్ ఫ్యాన్స్ అలాగే రాంచరణ్ యువశక్తి బ్యాచ్ రెడీ అయ్యారు. సాదాసీదాగా కాకుండా హైదరాబాద్ శిల్పకళా వేదికలో మార్చ్ 26న జరుపనున్నట్లు తెలుస్తుంది. ఈ వేడుకకు రాంచరణ్ తో పాటు పలువురు మెగాఫ్యామిలీ వారు ఆచార్య ఆర్ఆర్ఆర్ సినిమాల బృందాలు కూడా హాజరయ్యే అవకాశం ఉన్నట్లు టాక్. ఇప్పటికే రాంచరణ్ ఫ్యాన్స్ పుట్టినరోజు ఏర్పాట్లు మొదలు పెట్టేసారు. నిజానికి మార్చ్ 27న చరణ్ పుట్టినరోజు. అయితే ఓరోజు ముందుగా 26న ఫ్యాన్స్ సెలెబ్రేట్ చేస్తున్నారు. ఈ పుట్టినరోజుతో రాంచరణ్ ముప్పై ఆరవ యేట అడుగు పెట్టనున్నాడు. ఇదిలా ఉండగా.. తాజాగా మరో వార్త వైరల్ అవుతుంది. ఆర్ ఆర్ఆర్ బృందం రాంచరణ్ నటించిన అల్లూరి సీతారామరాజు ఫస్ట్ లుక్ విడుదల చేయనుండగా.. మరోవైపు ఆచార్య బృందం కూడా రాంచరణ్ సిద్ధ పాత్ర ఫస్ట్ లుక్ రిలీజ్ చేసే ఆలోచన లో ఉన్నట్లు సమాచారం. మరి ఇదేగనక నిజమైతే ఒక్కరోజుతో ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఉంటుందని చెప్పవచ్చు. ఇప్పటికే రాంచరణ్ సినిమాలపై అంచనా లు ఓ రేంజిలో నెలకొన్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో ఆర్ ఆర్ఆర్ సినిమాతో రాంచరణ్ పాన్ ఇండి యా హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఇప్పుడు పుట్టినరోజున రెండు సినిమాల నుండి ఫస్ట్ లుక్ పోస్టర్స్ వస్తుండటం మెగా అభిమానులకు భారీ ట్రీట్ అనే చెప్పాలి. చూడాలి మరి మేకర్స్ అన్నట్లుగా రిలీజ్ చేస్తారేమో!

# 'మహర్షి'కి నేషనల్ అవార్డ్ వస్తుందని అప్పుడే చెప్పిన మహేష్..!




సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్లో 25వ చిత్రంగా వచ్చిన "మహర్షి" సూపర్ హిట్ అవడమే కాకుండా పలు అవార్డులను కూడా అందుకుంది. వ్యవసాయం ప్రాధాన్యతను తెలియజెప్పేలా వంశీ పైడిపల్లి తెరకెక్కించిన ఈ చిత్రంలో అప్పటికి మహేష్ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఇక నిన్న కేంద్రం ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డులలో రెండు విభాగాల్లో ఎంపికైంది 'మహర్షి'. 'ఉత్తమ వినోదాత్మక చిత్రం'తో పాటుగా 'ఉత్తమ కొరియోగ్రాఫర్'గా డ్యాన్స్ మాస్టర్ రాజు సుందరం కు అవార్డులు వచ్చాయి. అయితే 'మహర్షి' చిత్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కుతుందని ఈ సినిమా సెట్స్ పైకి వెల్లక ముందే మహేష్ బాబు అంచనా వేసినట్లు తెలుస్తోంది. తాజాగా మహేష్ బాబుతో వాట్సాప్ లో వంశీ పైడిపల్లి జరిపిన సంభా షణకు సంబంధించిన స్క్రీన్ షాట్ ట్విట్టర్ లో షేర్ చేశారు. వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేసిన 'ఊపిరి' చిత్రానికి ఫిలిం ఫేర్ అవార్డు రావడంతో అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ 2017 జూన్ లో మహేష్ బాబు వాట్సాప్ మెసేజ్ చేశారు. "ఫిలిం ఫేర్ గౌరవం దక్కిందని ఇప్పుడే విన్నాను.. నెక్స్ట్ సినిమాకు జాతీయ గౌరవం అందుకుంటావు" అని మహేష్ పేర్కొన్నాడు. దీనికి వంశీ కృతజ్ఞతలు చెబుతూ అందుకోసం గట్టిగా ప్రయత్నిస్తానని రిప్లై ఇచ్చాడు. మహేష్ దీనికి స్పందిస్తూ.. "మన సినిమా కోసం ఏం కావాలన్నా చేయడానికైనా నేను సిద్ధంగా ఉంటాను.. దీన్ని మరో స్థాయికి తీసుకెళ్లు'' అని పేర్కొన్నాడు. ఈ స్క్రీన్ షాట్ చూసిన ఫ్యాన్స్ 'మహర్షి' మీద మహేష్ కు స్క్రిప్టు దశలోనే జాతీయ అవార్డు వస్తుందని చెప్పడం మాములు విషయం కాదని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వంశీ పైడిపల్లి ట్వీట్ చేస్తూ "మహేష్ సర్ అప్పుడు మహర్షి మీద పెట్టుకున్న నమ్మకం వల్లే ఇప్పుడు ఈ అవార్డ్ దక్కింది. మహర్షి పై ఎంత భరోసానో చెప్పడానికి 2017లోనే ఆయన మాటలే నిదర్శనం. మీ మాటలు నిజమయ్యాయి. థాంక్యూ సర్" అని పేర్కొన్నారు.

# టాలీవుడ్‌లో స్ట్రెయిట్ సినిమాలకు సూర్య ప్లాన్



కోలీవుడ్ టాలీవుడ్ లో స్టార్ హీరో సూర్యకు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. తమిళ పరిశ్రమకు ధీటుగా తెలుగులోనూ బంపర్ హిట్లు కొట్టాడు. ఇక్కడా అతడు మార్కెట్ పరిధిని విస్తరించాడు. అయితే ఇటీవలి కాలంలో అతడికి వరుస పరాజయాలు ఊపిరాడని వ్వకపోవడంతో మార్కెట్ డౌన్ ఫాల్ అయిన సంగతి తెలిసిందే. అయినా తెలుగు వారంటే సూర్యకు అభిమానం ఎక్కువ. అందుకే ఇప్పుడు నేరుగా తెలుగులో స్ట్రెయిట్ సినిమాల్ని నిర్మించేందుకు సూర్య రంగం సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఇప్పటికే తమిళంలో 2డి ఎంటర్ టైన్ మెంట్స్ పేరుతో సొంత బ్యానర్ ప్రారంభించి విజయాలు అందుకున్నారు. తెలుగులోనూ ఒక కొత్త బ్యానర్ ప్రారంభించి స్ట్రెయిట్ సినిమాలు తీస్తారట. అందుకోసం స్థానికం గా పేరున్న బ్యానర్లతో టై అప్ అయ్యి.. కంటెంట్ బేస్డ్ సినిమా లను రూపొందించడానికి ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నారని తెలిసిం ది. సూర్య ఇప్పటికే పలు బ్యానర్ లతో చర్చలు జరుపుతున్నారని కూడా కథనాలొస్తున్నాయి. ప్రస్తుతం తెలుగు సినిమా స్థాయి అమాంతం పెరిగింది. యూనివ ర్సల్ అప్పీల్ ఉన్న సినిమాల్ని మన మేకర్స్ రూపొందిస్తున్నారు. ఇక్కడ ఆడియన్ అందరినీ ఆదరించే మంచి గుణం కలిగి ఉన్నారు. ఇరుగు పొరుగు భాషల దర్శకనిర్మాతలు టాలీవుడ్ లో ప్రవేశించేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు కాబట్టి.. తాను కూడా ప్రత్యక్షంగా తెలుగు చిత్రాలను నిర్మించాలనుకుం టున్నారట. అందుకే సూర్య తెలివిగా తన ప్రణాళికల్ని విస్తరిస్తున్నారని తెలుస్తోంది.

సూర్య తెలుగు స్ట్రెయిట్ సినిమా రక్తచరిత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఇకపైనా స్ట్రెయిట్ తెలుగులో నటించే ఆలోచన ఉంది. అలాగే నేరుగా తెలుగులోనే సినిమాలను నిర్మించే ప్రయత్నం చేస్తుండడం మనవాళ్లలో ఆసక్తిని పెంచుతోంది.

# 'ఆదిపురుష్' షూట్ పై డైరెక్టర్ కామెంట్స్..!






యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ - బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ కాంబినేషన్ లో "ఆదిపురుష్" సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. టీ-సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్ - క్రిషన్ కుమార్ - ప్రసాద్ సుతార్ - రాజేష్ నాయర్ - ఓం రౌత్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామాయణ ఇతిహాసం నేపథ్యంలో రూపొందే ఈ చిత్రంలో ప్రభాస్ రాముడిగా.. సైఫ్ అలీఖాన్ రావణుడిగా కనిపించనున్నారు. సీత పాత్రలో బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ నటించనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో ప్రత్యేకంగా వేసిన సెట్స్ లో జరుగుతోంది. ఏప్రిల్ మొదటి వారం వరకు జరగనున్న ఈ షెడ్యూల్ లో ఓ సాంగ్ తో పాటుగా కొన్ని యాక్షన్ సీన్స్ కూడా చిత్రీకరించనున్నారని సమాచారం.

ఇకపోతే ఇటీవల ఓ డైలీ తో మాట్లాడిన ఓం రౌత్ షూటింగ్ ఎలా జరుగుతున్నదీ వెల్లడించారు. 'ఆదిపురుష్' షూటింగ్ అంతా పాజిటివిటీతో జరుగుతోందని.. అందరూ ఎనర్జిటిక్ గా ఇందులో పాల్గొంటున్నారని ఓం రౌత్ చెప్పుకొచ్చారు. 3డీ టెక్నాలజీలో రూపొందనున్న ఈ సినిమా సెట్స్ లో ఉన్న పాజిటివిటీ సిల్వర్ స్క్రీన్ పై కనిపిస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇకపోతే ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం సెట్స్ లో గ్రీన్ మ్యాట్ పై షూట్ చేయనున్నారని తెలుస్తోంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989